THE ANDHRA PATRIKA - MADRAS

4 పేజీలు వెల 1 అణా.

విదేశాలకు తిరిగి గోధుమపిండి ఎగుమతి. మార్కెట్ల స్వాధీనానికి ప్రయత్నం —8 వ పేజీ

ఆంధ్రపత్రిక

భారతీయ కుటుంబాల ప్రవేశానికి దక్షిణాఫ్రికా నిరోధం: బిల్లుకు పార్లమెంటు ఆమోదం — 2వ పేజీ

Regd. No. M 1118 సంపుటం 40 సంచిక 180 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO బుధవారము 30-9-1953

ఆంధ్రావతరణ మహోత్సవానికి కర్నూలులో రంగం సిద్ధం

రంగురంగుల విద్యుద్దీప కాంతులతో ఆంధ్రరాజధాని భవనాల అలంకరణ

రాష్ట్రావతరణ మహోత్సవాన్ని దిగ్విజయంగా జరపడానికి కర్నూలు ప్రజల ఉత్సాహం

వివిధ శాఖల సెక్రటరీలకు భవనాల కేటాయింపు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, సెప్టెంబరు 28: ఆంధ్ర రాష్ట్రావతరణోత్సవ సందర్భంలో ఆంధ్ర 'రాజ భవన్' సెప్టెంబరు 30, అక్టోబరు 1 మధ్యలో విద్యుద్దీపాలతో ఇంద్రభాయమానంగా అలంకరించడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి.

ఈ అలంకరణలను విద్యుద్దీపాలనూ, "ఫ్లడ్ లైట్"తోనూ చేస్తారు. దీపకాంతులు, సుమారుగా జాతీయ పతాకంలోని రంగులమాదిరిగా ఏర్పాటు చేయబడుతాయి.

రాజభవన అవరణమంతా ఫ్లడ్ లైట్లు కలిగించబడుతుంది. భవనం అవరణల నదివైపునున్న చిన్న చెట్లుకూడా నదివైపునుండి ఆకర్షణీయంగా కనపడేటట్లు రంగురంగుల బల్బులలో అలంకరించబడుతుంది. పెద్దచెట్లకు, తూరంగు దీపాలతో పాటు ఫ్లడ్ లైట్లు కూడా అమర్చబడుతాయి.

భవనపు దక్షిణభాగం, తూర్పు, పడమటి వైపు మంచిగాని, రోడ్డుమీదనుంచిగాని కనబడదు. కనుక అది 500 వాట్ల ఫ్లడ్ లైటుతో మాత్రం అలంకరించబడుతుంది.

పడమరభాగంకూడా, అదేవిధంగా దీపాలంకరించబడుతుంది.

భవనపు తూర్పుభాగం, భవనపు అంచులన్నిటికీ కేసరివర్ణంగల బల్బులు అమరేటట్లు ఏర్పాటు చేయబడుతుంది. భవనపు మధ్యభాగం తెల్లటి కాంతిచ్చే ఫ్లడ్ లైట్లతోను కింభాగం ఆకుపచ్చదీపాల వరసతోనూ, ఫ్లడ్ లైట్లతోను ఏర్పాటు చేయబడుతుంది. వరండాలోపల రంగు దీపకాంతులు ఐదజల్లే ఫ్లడ్ లైట్లు ఏర్పాట్లుచేయబడతాయి.

ఉత్తరభాగంలోకూడా పైభాగం త్రివరంగు దీపాలతోనూ, క్రిందిభాగం కుంకుమపత్పురంగుతోను ఏర్పాటు కావబడుతాయి.

ప్రధానరోడ్లపైన కూడా దీపాలు ఏర్పాటు అమర్చబడ్డాయి.

ఆంధ్రరాజమెయిన్ రోడ్డు పూర్తిగా పెద్ద పైటితో భవనపు ముందుభాగాలలోనే విమానాలైట్లు, ఫ్లడ్ లైట్లతో ఏర్పాటు చేయబడుతుంది.

ప్రజల వుత్సాహం

రాజభవనం అలంకరణలను చూసేందుకు స్త్రీలు, పురుషులు వందలాదిగా వస్తున్నారు. నగరంలో ఏ వీధిలో చూచినా పట్టణాన్ని రాజధాని నగరముగ మార్చడానికి పనులుజరగటం కనిపిస్తున్నది.

రాష్ట్రావతరణ ఉత్సవములో బందోబస్తు నిమిత్తం 13 కంపెనీలు అంటే మూడు వేలమంది సాయుధపోలీసు దళం రప్పించబడుతోంది. అందులో 2 కంపెనీలు నిన్న కర్నూలు చేరాయి.

ప్రస్తుతానికి ఆంధ్ర మంత్రులు ఉద్యోగులకు ఇళ్లకేటాయింపు పూర్తయింది.

ఇండ్ల కేటాయింపు

ఎక్సైజు ఆఫీసు భవనములో ముఖ్యమంత్రి వుంటారు. హవాకాబాగ్ క్వార్టర్లు బంగళాలు, డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు బంగళాలు, కెనాల్ విల్లా, జటప్రోలు దేవబంగళాలు అనుసరించి మంత్రులకు కేటాయించబడినవి. అసెంబ్లీ స్పీకరు 'రాక్ వుడ్' బంగళాను కేటాయించారు. చీఫ్ కార్యదర్శి జిల్లాపోలీసు సూపరింటెండెంటు బంగళాలో వుంటారు. చీఫ్ ఇంజనీరు ఇరిగేషనుకు సంబంధించిన వ్యవసాయోద్యోగి ఆఫీసు పక్కన ఎక్సిక్యూటివ్ ఇంజనీరు ఎంపాయిమెంటు ఎక్సేంజి ఆఫీసు ఇచ్చారు. విద్యాశాఖ కార్యదర్శి జిల్లా వ్యవసాయోద్యోగి ఇంటి పక్కన డిప్యూటీ కార్యదర్శికి ఎలెక్ట్రికల్ ఇంజనీరు ఇంటిని రిజిస్ట్రేషన్ శాఖ కార్యదర్శికి ధర్మదాయాల బోర్డు ఆఫీసును, ఆర్థిక కార్యదర్శికి పరిశీలకుల అసిస్టెంటు డైరెక్టరు ఇంటిని లా సెక్రటరీకి కమర్షియల్ టాక్సు ఆఫీసరు కార్యాలయమును, లేజిస్లేటివ్ కార్యదర్శికి రహదారుల అసిస్టెంటు ఇంజనీరు ఇంటిని హోంశాఖజాయింటు కార్యదర్శికి జిల్లా పశువైద్యాధికారి కార్యాలయం అభివృద్ధిశాఖ కార్యదర్శికి జిల్లాపోలు చిన్నబంగళా కేటాయించబడింది. గవర్నరు కార్యదర్శికి డా॥ నరసింహాచారి బంగళాను ఇచ్చారు. పర్చింగ్ పాస్ ఆఫీసర్సు ఇంటిని డిప్యూటీ చీఫ్ ఇంజనీరుకు ఇన్‌కంటాక్సు ఆఫీసరు ఇంటిని డి ఎస్ పి (సి ఎస్ ఐ)కు పార్లమెంటు మేజరు క్వార్టర్సును సి ఎం డి రైల్వేల డి ఎం జి, రహదారి డివిజనల్ ఇంజనీరు బంగళాను మేజరు సంబియార్‌కు, కొత్తింటి సుబ్బయ్యగారిఇల్లు ఎక్స్‌ట్రాంచి డి ఎస్ పికి కేటాయించబడింది.

వారం పదిరోజులనుండి తెరిచిలేకుండా వర్షాలు కురుస్తున్నందున ఇండ్లాలు నిర్మించిన ప్రాంతాలు రెండుపక్కల ఊరిచ ఎక్కువగ కనిపిస్తున్నది. ఇంతవరకు వచ్చివున్న ఉద్యోగులు కూడా చేరాలనో వుండేటానికి పంపియిస్తా ఊళ్ళో ఇళ్లు దొరుకుతేయేమానని వెదుక్కుంటున్నారు. ఇద్దరుద్యోగులు కలిసివస్తుండలా ఇల్లు ఏమైనా వున్నదా అనేది మొదటి ప్రశ్నగ వున్నది.

ఊళ్లో చూదామా ఇళ్ళకు అద్దెవిపరీతముగ పెరిగిపోయింది. కర్నూలులో ఇటీవల కట్టినవిలేప్ప మిగిలివిన మిద్దెలు కర్నూలు రాజధానిగ నిర్ణయించబడినాలు సెలయినవనూ పాటులలో కల్గిన వారుకూడ గృహనిర్మాణము చేపట్టు ప్రయత్నించినటు కనబడదు. రాజధాని ఇక్కడ ఎంతకాలం వుంటుందో నమ్మకం లేకపోవటమే ఇందుకు కారణమని వారు అంటున్నారు:

ఏమైనా ఇబ్బందులు లోపాలు ఉన్నా రాష్ట్రంఏర్పడుతున్న ఆనందంలో మునిగిపోయి ఉద్యోగులు పిల్లబంధి ప్రతిఒక్కరు అత్యుత్సాహంతో అవతరణ ఉత్సవాన్ని జయప్రదం చేయటకు కాయకష్టుల కృషి చేస్తున్నారు.

శుక్లా ప్రభుత్వానికి అఖండ విజయం

అవిశ్వాస తీర్మానం ఓటమి

నాగపూరు, సెప్టెం 28: పండిత రవిశంకరశుక్లామంత్రివర్గంపై ప్రతిపక్షం వారు ప్రతిపాదించినవిశ్వాసరహిత తీర్మానం ఈ వేళ మధ్యప్రదేశ్ ఎసెంబ్లీలో 150-19 వోట్లతో వీగిపోయింది.

మంత్రివర్గ సమస్యపై చర్చలు

ప్రధాని నెహ్రూతో సంప్రతించేవరకూ మంత్రులజాబితా నిర్ధారణకాని సూచన

కర్నూలు, సెప్టెంబరు 29: ఆంధ్ర రాష్ట్ర అవతరణ మహోత్సవానికి తెల్లవారితే ఇక 24గంటల వ్యవధిమాత్రమే వున్నది. అక్టోబరు 1-వతేదీ గురువారం ఉదయం ఈమహోత్సవ కార్యక్రమం ప్రారంభ మవుతుంది. ఆంధ్రరాష్ట్ర గవర్నర్‌గా శ్రీ చందూలాల్ త్రివేదీ ప్రమాణస్వీకారంతో కార్యక్రమాన్ని ఉపక్రమిస్తారు.

కొత్తగా ఏర్పడే ఆంధ్రరాష్ట్ర మంత్రివర్గానికి ప్రకాశం పంతులుగారు నాయకత్వం వహించే విషయం నిస్సందేహంగా తేలినప్పటికి మంత్రివర్గంలో ఎవరెవరు సభ్యులుగా వుంటారన్న విషయం మాత్రం ఇంకా స్పష్టపడలేదు. వివిధ రాజకీయపక్షాల నాయకుల మధ్య ఇక్కడ నిర్విరామంగా సమాలోచనలు సాగుతున్నవి.

ప్రకాశం, సంజీవరెడ్డి గారలు నిన్న ఈ విషయమై చర్చించారు. తిరిగి నేడూ రేపూ కూడా వీరి చర్చలు కొనసాగిస్తారు.

సంజీవరెడ్డిగారు నిన్న సాయంత్రం శ్రీ త్రివేదిని రాజభవనంలో దర్శించి మాట్లాడారు. నేడు మళ్లీ కలుసుకుంటారు. మంత్రివర నిర్మాణ వ్యవహారాన్నీ, రాష్ట్రావతరణ కార్యక్రమాన్నీ గురించే వీరు చర్చించినట్లు తెలుస్తున్నది.

ఏమైనా మంత్రుల జాబితా గురించి శనివారం తుది నిర్ణయం జరగదని కాంగ్రెసులో అభిజ్ఞవర్గాల వారనుకొంటున్నారు. ప్రధాని నెహ్రూతో సాయంకాలం ఇక్కడికివస్తారు. మంత్రుల జాబితా తుదినిరయం జరిగే ముందాయనను సంప్రతిస్తారని అనుకొంటున్నారు.

ఆంధ్ర ప్రభుత్వంలో ఏడుగురు మంత్రులుండాలని కాంగ్రెసు అధిష్ఠానవర్గం నిర్ణయించినా ఈ సంఖ్య ఇంకా రెండు మూడింటివరకు పెరుగవచ్చు అనుకొంటున్నారు. ఈ విషయం గురించి కూడా కాంగ్రెసు అధ్యక్షుడు పండితి నెహ్రూను సంప్రదిస్తారు.

రంగాగారికి స్థానం?

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, సెప్టెంబరు 29 ఆంధ్ర రాష్ట్ర నూతన మంత్రివర్గంలో కృషీకార్ పార్టీ నాయకులైన రంగాగారిని ఎలాగైనా చేర్చాలని ప్రకాశం పంజీవరెడ్డిగార్లు పట్టుదలగా ఉన్నట్లు తెలుస్తోంది.

రంగాగారిని మంత్రివరంలో చేర్చినట్లయితే కృషికార్ లోక్ పార్టీలో చీలికలు రాకుండా నివారించవచ్చని ప్రకాశం పంజీవరెడ్డిగార్లు అభిప్రాయపడుతున్నట్లు వారికి సన్నిహితమైన వర్గాలద్వారా తెలుస్తోంది.

సంజీవరెడ్డి ప్రకాశంగార్లు భయులూ కలిసి మంత్రివరంలో చేరవలసిందిగా బహుశా కోరవచ్చును. అయితే భారత ప్రధాని నెహ్రూతో సంప్రదించిన మీదటనే రంగాగారు ఒక నిర్ణయానికి రావచ్చునని కూడా ఒక అభిప్రాయము ఉన్నది.

ఇవాళ కాల్లో ఇక్కడకు వచ్చినవలచున్న గారిని ఈ విషయం గురించి అడగా తమకు తెలిసినంతవరకూ మంత్రివరంలో చేర వలసిందిగా రంగాగారిని కోరటం జరగలేదని అన్నారు.

అగ్రరాజ్య సభలో చైనా ఉండవలసిందే

రష్యా స్పష్టీకరణ

వాషింగ్టన్, సెప్టెంబర్ 29 ప్రపంచ వివాదాల పరిష్కారానికై చర్చించే నిమిత్తం 4 అగ్రరాజ్యాల ప్రతినిధులు చర్చించేందుకు కొరియాలో పరాజ్యాలు పంపిన ఆహ్వానాన్ని నిరాకరిస్తూ రష్యా జవాబిచ్చినట్లు తెలుస్తున్నది. అగ్రరాజ్యాల సమావేశంలో కమ్యూనిస్టు చైనాకు స్థానం ఉండితీరాలని రష్యా ఈసందేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

మద్రాసు విద్యాశాఖ డైరెక్టర్‌గా శ్రీ నియామకం

మదరాసు, సెప్టెంబరు 28 పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డిప్యూటీ డైరెక్టరు (హైస్కూల్స్) శ్రీమతి టి సి శ్రీనివాసన్‌గారు మదరాసు ప్రభుత్వ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టరుగారు లైబ్రరీల డైరెక్టరుగా మరు ప్రభుత్వ పరీక్షల కమిషనరుగా శ్రీయుత్ గోవిందరాజులు నాయుడుగారికి బదులు నియమింపబడ్డారు.

ప్రజా ఉద్యమంద్వారా విశాలాంధ్ర స్థాపన

హైద్రాబాద్ ఆంధ్రమహాసభ సదస్సు తీర్మానాలు

హైదరాబాదు సెప్టెం 28 బలమైన ప్రజా వుద్యమంద్వారాను తీవ్ర పోరాటంద్వారాను మాత్రమే హైద్రాబాదు విచ్ఛిత్తి జరిగి విశాలాంధ్ర యేర్పడగలదని బుధవారం ఎల్లారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన ఆంధ్ర మహాసభ సదస్సులో తీర్మానించారు.

హైద్రాబాదుకు చీఫ్ కమిషనర్ రాష్ట్రంగా చేయాలన్న సూచనను, నిజాంనవాబు రాజప్రముఖుగా వుండటం కొనసాగనివ్వాలనే వాదనను తీవ్రంగా ఖండించారు. విశాలాంధ్ర నిర్మాణానికి అన్ని ఎక్షాలుకలిసి ఐక్య సంఘటన నిర్మించాలని మరో తీర్మానం చేశారు.

ఉర్దూనియోనూ కేంద్రం హిందీ విశ్వవిద్యాలయంగా చేయాలనే సూచనను నిరసిస్తూ విద్యాబోధన ప్రాంతీయ భాషలలోనే జరగాలని కోరారు. సందికొండ ప్రాజెక్టు పర్వరమే ప్రారంభించాలని కోరుతూ మరో తీర్మానం ఆమోదించారు.

తాత్కాలిక రాజధాని నిర్ణయం మారాలి

కర్నూలు తాత్కాలిక రాజధానిగా ఆంధ్రులకు యేమాత్రం సౌకర్యంగా వుండదనీ, ప్రజాప్రతినిధులు తమ నిర్ణయం మార్చుకుని విజయవాడనే నిర్ణయించాలనీ విజ్ఞప్తిచేశారు స్వామి.

కాంగ్రెసు వైఖరిపై విమర్శ

పి టి ఐ వార్తా సంస్థ ఇలా తెలుపుతున్నది.

"బలమైన ప్రజా వుద్యమం ద్వారా హైద్రాబాదు విచ్ఛిత్తి సాధించి హైద్రాబాదు రాజధానిగా విశాలాంధ్ర యేర్పరచాలని సదస్సులో తీర్మానించబడినది. సంస్థాన విచ్ఛిత్తికి వెంటనే ముందడుగు వేయకుండా ఆలస్యం చేస్తున్నందుకు, విచ్ఛిత్తిని వ్యతిరేకిస్తున్నందుకు సంస్థాన కాంగ్రెసును విమర్శించారు. నిజాం నవాబు రాజప్రముఖుగా విశాలాంధ్రను అంగీకరిస్తే తెలంగాణా ప్రజలు అటి చర్యలను ప్రతిఘటింపగలరని కూడ తీర్మానించారు."

మద్రాసు, సెప్టెంబరు 29: మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు కోటలోని మంత్రివర మందిరంలో ఇవాళ మంత్రుల ఇష్టాగోష్ఠి సమావేశం జరిపారు. ఆంధ్ర మంత్రులు బాబు రంగారెడ్డి, డా॥ మల్లవరపు వెంకటకృష్ణ రావుగారలు హాజరయ్యారు.

ఆంధ్ర అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సమావేశం

ప్రస్తుత పరిస్థితిపై శ్రీ సంజీవరెడ్డి వివరణ

ప్రకాశం పంతులుగారి హాజరు

[ఆంధ్రపత్రిక విలేఖరి]

కర్నూలు సెప్టెంబరు 28 సంజీవరెడ్డిగారి అధ్యక్షతన ఇక్కడి "ఇల్లూరు మహలులో" నేటి మధ్యాహ్నం మూడు గంటలకు ఆంధ్రశాసనసభా కాంగ్రెసుపార్టీ సమావేశం జరిగింది. ఇటీవలనే కాంగ్రెసులో ప్రకాశంపంతులుగారు సహసభ్యులుగా చేరారు. కనుక ఆయనగూడా యీ సమావేశానికి వచ్చారు.

పంతులుగారు సభాపతికి రాగానే శ్రీ సంజీవరెడ్డి పార్టీ కార్యదర్శి టి ఎన్ వెంకటసుబ్బారెడ్డి గారలు ఆయనకు స్వాగతమిచ్చారు. మిగతా సభ్యులు లేచినిలబడి పంతులు గారికి స్వాగతంచెప్పారు.

ప్రకాశంపంతులుగారు కాంగ్రెసులో తిరిగిచేరిన సభ్యులుగా చేరడం ప్రజాసోషలిస్టుపార్టీ కృషిక్ పార్టీల వైఖరులు మున్నగు విషయాలు సంజీవరెడ్డిగారు ఈసమావేశంలో సభ్యులకు ఎరుక పరచారని తెలుస్తున్నది.

ఈసమావేశానంతరం సంజీవరెడ్డిగారు పత్రికా విలేఖరులతో యిలా అన్నారు:

"ప్రకాశం పంతులు గారిని తిరిగి కాంగ్రెసులో చేరడానికి ఒప్పించగలగడం ఘనవిజయంగా భావిస్తున్నాను. ఆంధ్ర శాసనసభా కాంగ్రెసు పార్టీ నాయకుడిగా ఎన్నికైన తరువాత ఈ 6 నెలలనుంచీ ఇందుకు ప్రయత్నిస్తున్నాను. ఈనాడా మనకాంగ్రెసులో తిరిగి చేరినందుకు నాకు చాలా సంతోషంగావున్నది."

"ప్రజాసోషలిస్టు సభ్యులు అందరు కాంగ్రెసులో సహ సభ్యులుకానవసరంలేదు'

—శ్రీ సంజీవరెడ్డి వివరణ

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

కర్నూలు, సెప్టెంబరు 28: "ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గంలో చేరనున్న ఇతర ప్రజాసోషలిస్టు పార్టీసభ్యులుకూడా శాసనసభా కాంగ్రెసుపార్టీలో సహ సభ్యులుగా చేరాలని నేనెన్నడూ చెప్పలేదు. ఇప్పుడూ ఆ విధంగా చెప్పబోవడంలేదు" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు, ఆంధ్రశాసనసభా కాంగ్రెసు పార్టీనాయకుడు అయిన నీలం సంజీవరెడ్డిగారన్నారు.

కాంగ్రెసు పార్టీ సభ్యుడు మాత్రమే ఆంధ్ర మంత్రివరానికి నాయకత్వం వహించాలని తాను లాగడ అన్నానని అందుకు తనను ఎవరు ఎన్నివిధాల విమర్శించినా, ఇప్పుడదే జరగబోతున్నదని కూడా రెడ్డిగారు ఈ సందర్భంలో పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు నాయకుడు, టంగుటూరి ప్రకాశంపంతులు గారు తదితరాంధ్ర నాయకులు ఇక్కడికి రావడంతో ఆంధ్ర మంత్రి వర్గ నిర్మాణంలో తుది ఘట్టం జరుగుతున్నది. ఈవిషయం గురించి తుది సమాలోచనలు జరపడానికి రెడ్డిగారు నేటి సాయంకాలం కేవలం పరామర్శించి రావడానికి తాము త్రివేదిని చూచివచ్చామన్నారు. బహుశా రేపు తిరిగి పంతులుగారిని కలుసుకుంటాను అని కూడా రెడ్డిగారన్నారు.

"ఆంధ్రమంత్రివర్గంలో శ్రీయుతులు ప్రకాశం విశ్వనాథం, సంజీవరెడ్డిగారలుండడం శుభమని పత్రికలలో వెలువడిన వార్తలు నిజమేనా?" అని ప్రశ్నించగా సంజీవరెడ్డిగారు ఇలా జవాబుచెప్పారు:

"మంత్రివర్గ నిర్మాణం గురించి నేనింతవరకు ఆలోచించలేదు. అసలు ఇది అంతా ముఖ్యమనుకోకూడదు. చివరి ఘడియలో ఏదో ఒక జాబితా ఖాయంచేస్తాం. ఇప్పుడు మంత్రివరంలో వుండడం ఖాయమని భావించబడుతున్న కొందరు మంత్రివర్గంలో లేకపోయినా లేకపోవచ్చు. ఉదాహరణకు చెబుతున్నాను మంత్రిగా ఉండడం కంటే పార్టీ నాయకుడుగానూ, అధ్యక్షుడుగానూ వుండి కాంగ్రెసు సంఘము నిర్వహించడం ముఖ్య విషయం."

"మంత్రుల సంఖ్య ఏడా లేక నవా" అని ప్రశ్నించగా రెడ్డిగారిలా అన్నారు

"రేపటికి మధ్యాహ్నం 2 బాగుంటే (2 వ పేజీ చూడుడు)

ఆంధ్రప్రభుత్వ కార్యాలయాలకు మద్రాస్‌లో అద్దెభవనాల ఏర్పాటు

మదరాసు, సెప్టెంబరు 28: ఆంధ్ర రివెన్యూబోర్డుఆఫీసు యితరశాఖల పెద్ద ఉద్యోగుల ఆఫీసులు నగరం అదెఇండ్లలోకి మార్చుటానికి ఏర్పాట్లు దాదాపు పూర్తికావచ్చాయి.

ఆంధ్ర రివెన్యూబోర్డుఆఫీసు ఖలీల్ భవనములందు "రిసిప్రొయం" అనే భవనము (మౌంటురోడు) అక్టోబరు 8 వ తేదీనుండి మొదలౌతుంది.

ఇతర కార్యాలయాలు దిసువ స్థలాలలో ఉంచుతున్నారు.

మెడికల్ సర్వీసెస్ పబ్లిక్ హెల్తు డైరెక్టరు ఆఫీసు నెం 10 స్టర్లింగురోడ్డు సుంగంబాక్కం

విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు ఆఫీసు నెం 20 రట్ లెండ్స్ గేటు సుంగంబాక్కం

రిజిస్ట్రేషను ఇన్‌స్పెక్టరు జనరలు ఆఫీసు నెం 12 (ఎ) మార్షల్ రోడు ఎగ్మూరు

పరిశీలకులశాఖ డైరెక్టరుఆఫీసు నెం 61 గోవిందనారాయణ స్వామి చెట్టి రోడ్డు త్యాగరాయనగరు

స్థానికసంస్థల ఇన్‌స్పెక్టరు కార్యాలయం నెం 141 మాక్రేస్ రోడ్డు రాయపేట

కార్మిక కమిషనరు ఫాక్టరీల యిన్‌స్పెక్టరు ఆఫీసు నెం 60/10 ఎడ్వర్డ్ ఇలియట్ రోడ్డు పెరంబూరు

కారాగృహముల ఇన్‌స్పెక్టరు జనరలు ఆఫీసు 14 విక్టోరియా క్రెసెంటు ఎగ్మూరు

ఆంధ్ర అమ్మకంపన్ను అప్పిలేట్ ట్రిబ్యునలు ఆఫీసు 20 అలివర్ రోడ్డు మైలాపూరు

పశుసంగాభివృద్ధి డైరెక్టరు ఆఫీసు జార్జిస్టాగార్డెన్సు కాపాకేజర్ రోడు ఎగ్మూరు

రేడియో ఇంజనీరు ఆఫీసు ప్రస్తుతం ఉంటే నెం 86 పీటర్సు రోడ్డు రాయపేటలోనే ఉంటుంది.

ఆటవికశాఖచీఫ్‌కన్సర్వేటరు ఆఫీసు నెం 19 (ఎ) సుంగంబాక్కం హైరోడ్డు.

హరిజనోద్ధరణగ్రామాభ్యుదయము కమ్యూనిటీ ప్రాజెక్టుల డైరెక్టరు ఆఫీసులు నెం 27 హాల్సురోడు ఎగ్మూరు

పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టరు ఆఫీసు కాలేజిలేన్ సుంగంబాక్కం

హైద్రాబాద్‌లో అదనంగా 1500 ప్రాథమికోపాధ్యాయులు

— నిరుద్యోగ నివారణకు పథకం

హైదరాబాదు, సెప్టెంబరు 28 దేశంలో విద్యావంతుల్లో నిరుద్యోగాన్ని రూపుమాపేందుకుగాను ప్లానింగు కమీషన్‌వారు వివిధ రాష్ట్రాలకు యిచ్చిన సూచన మనుసరించి యీయేడాదికి అదనంగా మరో 1500 మంది ప్రాథమికోపాధ్యాయులను నియమించుటకు వీలుగా సంస్థాన ప్రభుత్వం ఒక పథకం తయారుచేసింది.

సంస్థానంలో విద్యాభివృద్ధికొరకు 5500 మంది ప్రాథమిక వుపాధ్యాయులను నియమించాలని సంస్థాన పంచవర్ష ప్రణాళికలో వివరించబడినది. అనులో వున్న పథకం కాక, అదనంగా యీ 1500 మందిని నియమించాలన్న పథకం తయారుచేయబడినది. సంస్థానంలో వివిధ ప్రాంతాల్లో అక్టోబరు 2 గాంధీ జయంతి రోజున యీ క్రొత్త ప్రణాళికకు ప్రారంభోత్సవం జరుగుతాయి. ప్లానింగు కమీషన్ కేంద్ర ప్రభుత్వం కనుక యీ పథకం వివరాలను ఆమోదించినట్లయితే వుపాధ్యాయులను తీసుకోవడం ప్రారంభమవుతుంది. వారికి ముందు 6 వారాలు శిక్షణ యిచ్చిన తరువాత నియమిస్తారు.

ఈ యేడాదికి యీ పథకానికయ్యే నెలతింతో ఖర్చులో 25% హైదరాబాదు ప్రభుత్వం తరిమాది కేంద్ర ప్రభుత్వం భరిస్తాయి. (పి. టి. ఐ)

'మహత్తర ఆంధ్ర రాష్ట్ర

స్థాపన ఉత్సవ సమయమునందు

మా హృదయపూర్వక అభినందనములు

మా ఆంధ్ర పోషకులకు, సర్వతోముఖమైన అభివృద్ధి నాకాంక్షించుచూ, ఇదివరకు వలెనే ఇకముందు గూడా వారి అవసరముల అప్రమత్తతతో గమనించగలమని పూచీపడుచున్నాము

★

సేట్ శివరాయన్ అండ్ సన్సు మొహంతా

KKK, KK & K మార్కు సురేకారం, గంధకము, అల్యూమినియం పౌడరులు ఇతర బాణాసంచా మందులు షిప్ బ్రాండు మాచి వత్తులు తాజ్ బ్రాండు రోజనం, కర్పూర తైలం & వార్నీషు, సప్లయిచేయువారు

3/202, గోవిందప్ప నాయక్ వీధి,

ఫోను నెం 4281 టెలిగ్రాము నెం 1880 తంతి, Saltpetre

మద్రాసు - 1

ఇండియాలోకి ఉత్తమమైన
కానవేర్డ్స్, (రిజిస్టర్డ్ నెం 1888)
రూ 75,000
లకు పైగా ప్రతినెల బహుమతులు ఇవ్వబడుచున్నవి 1½ సంవత్సరముగా జరుగుచున్నది. కూపన్ కన్వెర్డ్సు డెపో ఏదెంట్లు ప్రతిచోటా కానలేమ 0 2 0 స్టాంపుతో దరఖాస్తు జేయండి
భారత్ క్రానవేర్డ్స్,
75, హారిసరోడ్డు మద్రాసు 2

పెండరు నోటీసు

భీమవరము మునిసిపాలిటీ

ఈ దిగువ ఎనులకు పీట్టు కవరులలో పెండర్లు కమీషనరుగారిచే 14 10 53 తేదీ బుధవారము పాయంకాలము 5 గంటలవరకు తీసుకొనబడును ధరావతు 100-కి రు 5/- లు చొ॥ కట్టవలయును పెండరు కొరకిచ్చుటకు పెండరు ఫారములు ఆఫీసునుండి పొందవచ్చును

పని వివరములు	ఎస్టిమేటు విలువ
18 వీధులు తారు	
కాయుటకు	రు 1,07,000/
పెపనరీ డ్రైయిను కట్టుట	రు 4,300/

ఇందుమూరి సుబ్బరాజు
కమీషనర్
భీమవరము (వెస్ట్ గో జిల్లా)

ఎలెక్షన్ నోటీసు

శ్రీ పార్థసారథి స్వామివారి దేవస్థానం
తిరువళ్లికేణి

పై దేవస్థానము (బ్రాహ్మణ) ధర్మకర్త స్థానమునకు పోటీచేయు అభ్యర్థుల అభ్యర్థనపత్రములు ప్రకటింపబడినవి

1 టి ఏ వరదాచారి
55, తులసింగ పెరుమాళ్ కోయిల్ వీధి
తిరువళ్లికేణి

2 వి వీరరాఘవాచారి
28 వెంకటరంగంపెద్ద వీధి
తిరువళ్లికేణి

నేం 37 శంకరాచారి వీధిలోని ఎం పోమరాజాగారి ఎలిమెంటరీ స్కూలు(పద్మావతి వారు మూసివేసినది) నందు 1953 అక్టోబరు 25 తేదీ ఆదివారము ఉ 7 నుండిను 12 వరకున్ను, మ 1 టి నుండి సా 7 వరకు బాలెట్ ద్వారా ఎన్నికజరుగును

తిరువళ్లికేణి, మద్రాసు 29 9 53 | సి రంగస్వామి అయ్యంగార్, రిటర్నింగు ఆఫీసరు

దక్షిణ రైల్వే.

దక్షిణ రైల్వే గ్రేయిన్ షాపులకు వచ్చి బియ్యము, ఉప్పుడు బియ్యము సప్లయి చేయుటకు టెండర్లు

పై రైల్వే గ్రేయిన్ షాపులకు దిగువ పదార్థములు సప్లయి చేయుటకు ఒక్కొక్క పదార్థానికు ఒక్కొక్క నోటీసు విడి విడిగా టెండర్లు, సీలు కవర్లలో చేర్చాలి, జాయింట్ పర్చేజింగ్ బోర్డు సదరన్ గ్రూప్ C/o కంట్రోలర్ ఆఫ్ గ్రేయిన్ షాప్సు దక్షిణ రైల్వే మద్రాసు బీచ్ స్టేషన్ బిల్డింగ్సు, మద్రాసు-1 వారికి 19-10 1953 తేదీ మధ్యాహ్నము 3 0 గంటల వరకు అంగీకరింపబడును

2. నోట్ I దక్షిణ రైల్వే, మద్రాసు

కావలసిన సరుకులు:

(1) కంది పప్పు	(4) నుంచినూనె
(2) మినప పప్పు	(5) ఉప్పు
(3) శనగ పప్పు	

8 నోట్ II దక్షిణ రైల్వే తిరుచినాపల్లి

కావలసిన సరుకులు:

(1) నుంచినూనె	(3) ఉప్పు
(2) కొబ్బరినూనె	

4 టెండర్లు పంపదలచిన వారు తమ టెండర్లను విడిగా ఫారములో నింపవలెను ఫారము ఖరీదు క్రింద (ఒక్కొక్కనోటుకు ఒక్కొక్క ఫారము ఖరీదు) రు 1/ పంపుచు మద్రాసు, పార్టీ టెండరు, దక్షిణ రైల్వే పేమాస్టరు అండ్ కాషియర్ కు రాయించి, దగువ సంతకము చేసిన వారి ఆఫీసునుండి షెడ్యూలు, స్పెసిఫికేషన్ కొరకు టెండరు ఫారము పొంద వచ్చును టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు దాని ఖరీదు వాపసు చేయబడదు

నిర్దిష్టమైన ప్రోఫార్మాలో ఒరిజినలులో రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికేటు దాఖలు చేయుట, టెండర్ల గమనింపబడుటకు ముఖ్యావసరము రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికేటు ప్రాఫార్డాదిగువ సంతకందారు ఆఫీసునుండి ఉచితంగా పొందవచ్చును

పన్ను విధింపదగిన ఆదాయము లేక, అందువల్ల పన్ను చెల్లుబడిన సర్టిఫికేటు నిర్ణయించిన ప్రోఫార్మాలో పంపలేని టెండరుదార్లు ఆ విధముగా ఒక ప్రమాణపూర్వక మైన అఫిడవిటును, దాని యథార్థతను గురించి ఆయా ఇన్కంటాక్సు ఆఫీసరుచేత గూడ సంతకం చేయించి, దఖలు చేయవలెను

చేర్మన్,
జాయింట్ పర్చేజింగ్ బోర్డు,
(దక్షిణ & తూర్పు రైల్వేలు,)
కంట్రోలర్ ఆఫ్ గ్రేయిన్ షాప్సు ఆఫీసు, దక్షిణ రైల్వే, మద్రాసు బీచ్ స్టేషన్ బిల్డింగ్సు మద్రాసు 1
28 9 1953

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ భాద్రపద బు॥ అష్టమి
1953 సం॥ సెప్టెంబర 30 బుధవారం
బు॥అస్తమ పగ 62 ఆదు సా 4 10నిర్ణయం
తె 4 48 ల
బు॥ నవమి అక్టోబరు 1 గురువారం
గు॥నవమి సా 4 30ఉపరాత్రి 38శేర్ణయం
ఉ 6 30కు రా 2 20 ల 4 రకు

ఆంధ్రపత్రిక

ఒకరోజుకు మొదటిపేజీ కనపడక యుప్రియము తన మన బాగు కొరకు నొడులకు నవనీయమునకే జరాయజనము పరమధర్మపదమం కెంజ్ (మహాధారణము)

శ్రీ విజయ సం॥ భాద్రపద బు॥ అష్టమి
బుధవారం

సూయజ్ సమస్య

సూయజ్ సమస్యా పరిష్కారానికి బ్రిటిష్ ప్రభుత్వంచేసిన తాజా ప్రతిపాదనలను ఈజిప్టు ప్రభుత్వం అంగీకరింపడంవల్ల పది హేను సంవత్సరాలుగా మధ్య ప్రాచ్యం లో నుస్థిర శాంతి స్థాపనకు ప్రతిబంధకంగా వుంటున్న అతి క్లిష్టసమస్య పరిష్కారం కాగల శుభ సమయం ఆసన్నమైంది గత అయిదారు సంవత్సరాల్లోనూ ఈ సమస్య పరిష్కారానికి అత్యంత సన్నిహితంగావచ్చి ఆఖరుక్షణంలో సమస్య మరింత క్లిష్టమైన సందర్భాలు అనేకం వున్నవి

ఈసంవత్సరారంభములో కూడా సూయజ్ ప్రాంతంలోని సైనిక స్థావరాలలో సాంకేతిక ప్రవీణుల నియామకం విషయంతప్ప ఇతర విషయాలన్నింటిమీదా అంగీకారంకుదిరినట్లు వార్తలు వెలువడినవి కాని ఆ ఒక్కవిషయం ఘోరాంగీకారం కుదరకపోవడంవల్లనే ఈ సమస్య ఇంతవరకూ పరిష్కారం కాకుండా వుండిపోయింది ఈజిప్టు సాంకేతిక నిపుణుల విషయంలో, వారు ధరింపవలసిన దుస్తుల విషయంలోతప్ప పూర్తి అంగీకారం కుదిరినందున, ఈ సమస్య త్వరలోనే పూర్తిగా పరిష్కారమైపోగలదని ఆశింపవచ్చును

మధ్యప్రాచ్య రక్షణవ్యవస్థ స్థాపన విషయంలో యిటీవల ఇతర ముస్లిం రాజ్యాలు ఎక్కువ ప్రశ్నలు వేయకుండా వున్నందునా, ఈజిప్టు సహకరించినా సహకరించకపోయినా ఈ వ్యవస్థ యేర్పడు సూచనలు గోచరించినందున ఈజిప్టు వైఖరిలో ఈ మార్పు వచ్చియుండవచ్చును ఏ విధముగా నైనా ఈజిప్టు ఆంతరంగిక వ్యవహారాలుకూడా ఒకదారిన సాగుతున్నట్లు కన్పించదు ఇప్పటికింకా రాజకీయవేత్తల అగ్రనాయకుల నిర్బంధించడం, వారిపై ఇంతవరకూ విచారణలు ప్రారంభించక పోవడం బట్టి, ఈజిప్టులో రాజకీయ పరిస్థితులు కుదుటబడలేదనే భావించవలసివస్తున్నది బ్రిటన్ తో సూయజ్ వ్యవహారంపై ఒడంబడికను సాధించిన జనరల్ నజీబ్ ప్రభుత్వానికి దేశంలో ప్రాబల్యం హెచ్చుగలదు నుడాన్ విషయంలో ఇదివరకే యీజిప్టు జాతీయాశయాలకు అనుగుణంగా ఒడంబడికను సాధించినందున మధ్యప్రాచ్యంలో ఈజిప్టు తిరిగి ప్రముఖ స్థానాన్ని పొందగలదు వీటన్నింటి దృష్ట్యా ఈజిప్టు పాలకులు సూయజ్ సమస్య త్వర పరిష్కారానికి కృషి చేయగలరని ఆశింపవచ్చును

భారతీయ కుటుంబాల ప్రవేశానికి దక్షిణాఫ్రికా నిరోధం

బిల్లుకు పార్లమెంటు ఆమోదం

కేప్‌టౌన్, సెప్టెంబరు 28 దక్షిణ ఆఫ్రికాలో నివసిస్తున్న భారతీయుల భార్యలను పిలలను దేశంలో ప్రవేశించకుండా అరికట్టడానికి దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం-రెచ్చిన వలసవాసుల నియమన (నవరణ) బిలును దక్షిణ ఆఫ్రికా పార్లమెంటు దిగువసభ నేడు ఆమోదించింది

మొన్న ఫిబ్రవరినెలలో ఈ ప్రభుత్వము 1914 లో తాను ఇచ్చివున్న ఇట్టి అవకాశాన్ని ఉపసంహరించడానికి నిశ్చయించుకొని ఇప్పుడు ఈ బిల్లును పెట్టింది

ఆఫ్రికాలో ఒక్క ఇండియన్‌లను తప్ప మరెవ్వరిని ఈప్రభుత్వం ఇటా బాధించడంలేదు ఇక్కడంగాన్ని తన వాదంలో చూపిస్తూ ఈ పార్లమెంటులో ఆఫ్రికనుల ప్రతినిధిగా వున్న శ్రీమతి మార్గరెట్ బెలింజర్ ఈబిలును ప్రతిఘటించింది ఈబిలులో ఏ అంశాన్ని దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం ఉద్దేశించి వుందో అది మూడవ పక్షపు కుట్రలకు భంగకారిగావుంది ఇది చాలా అన్యాయము అనిగూడా ఆమె వాదించింది

దక్షిణ ఆఫ్రికా సంఘాల ఇన్డాబ్ దక్షిణ ఆఫ్రికా అంతరంగిక శాఖా మంత్రి డా॥ ఎలెన్ డా జెన 1953 అక్టోబరు 10 కి ముందు ఇండియాలో పెళ్లిళ్లు చేసుకుని వచ్చిన వారిపట్ల ఈబిలు ఆమలపరిచేదాకు తిక్కిన కేసుల్లో గూడా ఉచితానుచితాలను విచారించి వ్యవహారాన్ని పరిష్కరించవలసిందిగా ఈ బిలులో వున్నాయి అని కొన్ని కొన్ని అనుమానాలను పార్లమెంటులో వివరించి చేశారు

మలాన్‌కు నేటాల్ ఇండియన్ కాంగ్రెసు ప్రత్యుత్తరం

దక్షిణ ఆఫ్రికాలో భారతీయులను గూర్చిన సమస్యను పరిష్కరించడానికి వారిని తిరిగి భారత దేశానికి పంపడం ఒక్కటే మార్గం అని ఈ మధ్య మలాన్ చేసిన వాదాన్ని ఖండించారు, భారతీయులకు ఇచ్చట వుండే హక్కు లేకపోతే మలాన్‌కు, ఈఇతర బిల్లులకు గూడా ఆహక్కు లేదని నేటాల్ ఇండియన్ కాంగ్రెసువారు నేడు స్పష్టంగా ఒక ప్రకటన చేశారు దక్షిణ ఆఫ్రికా భారతీయులు ఇచ్చట శాశ్వతంగా నిరసిస్తున్నారు వీరిలో 100కి 90 మంది ఇచ్చటపుట్టి, ఇది తమ దేశం అని భావిస్తున్నారు అందువల్ల ఇందులో తిరిగి భారతదేశానికి వెళ్లడం అనే పద్ధతిలేదు ఈ విషయాన్ని మరొక్కసారి గ్రహించడం యుక్తం అని గూడా వీరు ఈ ప్రకటనలో పేర్కొన్నారు

కెన్యా భారతీయ కాంగ్రెస్ ప్రణాళిక

నైరోబీలో అన్ని జాతులవారు కలిసిమెలిసి వుండడానికి వీలుగా తగిన పరిస్థితులు ఏర్పడాలంటే ఏమిచేయవలసివున్నదో వివరిస్తూ అద్భుత భారతీయ కాంగ్రెస్ వారు పెడొక ప్రణాళికను ప్రకటించారు ఇందులో 7 సూత్రాలు వున్నాయి అవి ఇవి (1) ఆఫ్రికన్‌లలో భూమి విషయమై ప్రబలి వున్న అశాంతిని పద్ధతిగా తొలగించాలి (2) ఆఫ్రికన్‌లకు సర్వతోముఖమైన అభివృద్ధికి అవకాశాలు కల్పించాలి (3) జాతి రంగు మొదలైనవాటిని ప్రాతిపదికలుగా తొలగించి, శక్తి సామర్థ్యాలను ప్రభుత్వ విభాగాలకు ప్రాతిపదికలుగా చేయాలి (4) వోటర్లు, మెంబరైన వాటిల్లో జాతిభేదాన్ని, వివక్షతను రద్దుచేయాలి (5) విద్యావిధానపద్ధతిని ఐరోపియన్, ఏషియన్ ఆఫ్రికన్ అంటూ ఇప్పుడువున్న పద్ధతిని రద్దుచేసి, అన్ని జాతులకు సమాన ప్రాతినిధ్యం వుండే విధంగా దాన్ని మార్చాలి (6) అన్నిజాతులకు సమాన ప్రాతినిధ్యం వుండే విధంగా శాసనసభకు, స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే విధంగా రాజ్యాంగ వ్యవస్థను మార్చాలి (7) కెన్యాను మధ్య ఆఫ్రికా ఫెడరేషన్‌లో చేర్చకూడదు

ప్రజాసోషలిస్టులు: సంజీవరెడ్డి వివరణ

[1 వ పేజీ తరువాయి]

ట్లున్నది ఏమైనా ఈ విషయమంతా ప్రభుత్వం యోచించవలసిన వారి నిర్ణయానికి వదలివేయబడుతుంది"

ఆంధ్ర రాష్ట్ర సభాపార్టీలో పెద్ద పార్టీ నాయకుడుగా ప్రభుత్వ యేర్పరచమని గవర్నరు మిమ్మల్ని కోరితే మీరేమి చేస్తారని ప్రశ్నించగా అది మంత్రి పెద్ద సమస్యకాదనీ సులభంగా పరిష్కార మవుతుందనీ సంజీవరెడ్డిగారన్నారు

రేపు ఇక్కడ జరుగనున్న కాపు సభా కాంగ్రెసుపార్టీ సమావేశంలో పాలాన వలసిందిగా ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యులకు ఆహ్వానాలు పంపించబడలేదనీ కాంగ్రెసులో ఇంకా అపాసిటీషన్ సభ్యులుగా వుంటున్న కృషికార్ పార్టీ సభ్యులకుమాత్రం ఆహ్వానాలు పంపించామనీ ఆ సమావేశానికి ప్రకాశంపంతులుగారు కూడా హాజరయితారని కూడా సంజీవరెడ్డిగా రన్నారు.

పంజాబు నూతన రాజధాని

అభివృద్ధికి సర్వకృషి జరగాలని గవర్నరు ఉద్బోధ

చండ్రిఘర్, సెప్టెంబరు 28: పంజాబు నూతన రాజధాని చండ్రిఘర్‌ను అభివృద్ధి చేయడానికి మనం తీవ్రప్రయత్నం చేయాలి రాష్ట్రపు లోని మారుమూల గ్రామాలుగూడా చండ్రిఘర్ అభివృద్ధిఅయ్యే పద్ధతులలో అభివృద్ధి కావాలి అని తూర్పు పంజాబు గవర్నరు శ్రీ సి పి ఎన్ సింగు ఈ నెల 27 న ఉద్బోధించారు

ఇక్కడ ఆయన బ్రహ్మాండమైన సెక్రటేరియట్ భవనాన్ని ప్రారంభించారు ఈ ఉత్సవానికి భారత ప్రభుత్వ హోంశాఖమంత్రి డాక్టర్ కట్జూగారు గూడా హాజరైనారు

పంజాబుప్రజలు మతోన్మాదిలేకుండా, తమ విభేదాలను తొలగించుకొని జాతీయభావంతో దేశాభివృద్ధికి కృషి చేయాలనీ, ఉద్యోగార్థులు జాగ్రత్తను ఉజ్జగించి నూతన దృక్పథంతో తమ విధులు నెరవేర్చాలని గవర్నరు ఉద్బోధించారు

ముఖ్యమంత్రి శ్రీ భీమసేన సచ్చార్ మాట్లాడుతూ ప్రజల కోర్కెలను మన్నించి మేము నూతన రాజధానిని చండ్రిఘర్‌లో స్థాపించాము చండ్రిఘర్ పంజాబ్ ప్రాంతంగా అభివృద్ధి అవుతున్నందుకు ఎంతో సిగ్గుపడ్డాము ఉద్యోగులు కాజకీయాలతో యెట్టి సంబంధమూ పెట్టుకోకుండా పరిపాలనా సంబంధమయిన తమ విధులను నిర్వర్తించాలి సెక్రటేరియట్ నిర్మించిన రాష్ట్ర పనివర్తాతులు అనిఅన్నారు

సింహళానికి చౌకగా బియ్యం అమ్మటానికి చైనా సమ్మతి

కొలంబో, సెప్టెంబరు 28: శ్రీలంక (1954) సంవత్సరాన్ని ఒక టికి 49 పౌన్లు (రు 653 1/3) చొప్పున సింహళానికి బియ్యం సప్లయి చేయటానికి చైనా అంగీకరించిందని తెలుస్తున్నది ఇది చైనా, సింహళాల బియ్యం రబ్బరు ఒప్పందాన్ని అనుసరించి జరుగుతుంది ప్రస్తుతం చైనా బియ్యం ధర టన్నుకు ఒకటికి (2240 పౌన్లబరువు) 54 పౌన్లు (720 రు) ఉన్నది.

దీనికి తగినట్లుగా సింహళం కూడా వచ్చే సం॥ తన రబ్బరుధరను తగ్గిస్తుంది ఏడాదికి 270 వేల టన్నుల బియ్యం కొనటానికి సింహళం అంగీకరించిందట

ఇదికాక, ఇంకా తనకు కావలసిన బియ్యంకోసం సింహళం బర్మాతో సంప్రతింపులు జరుపుతున్నది ఏడాదికి కనీసం 250 వేల టన్నుల చొప్పున 5 సం॥ల పాటు కొంటానని సింహళం మాటయిచ్చినట్లని బర్మా కోరింది ధర క్రమక్రమంగా తగ్గుతుందనీ చెప్పింది

మీనన్ ప్రతిపాదన

ఈప్రతిపాదనపట్ల సమితి ప్రతినిధి వర్గాల్లో సుముఖత కనిపించినట్లయితే సమావేశం చివరిఘట్టాల్లో కలుగు రు అగ్రనాయకులు సమావేశం కాజాలన్న తీర్మానాన్ని ప్రతిపాదిస్తారని ఆయన తరవాత విలేకరులతో చెప్తూ తెలియజేశారు

గడువులోగా కొరియా సమావేశం జరగాలి

లేకపోతే చిక్కులు రాగలవని సమితిలో మీనన్ హెచ్చరిక

న్యూయార్క్, సెప్టెంబర్ 29 "నిర్ణయించుకున్న గడువులో పల కొరియా రాజకీయ సమావేశం జరక్కపోతే అతికష్టమయిన పరిస్థితులు ఏర్పడగలవు అదీకాక అనుకున్నట్టుగా 90 రోజుల తరవాత ఖైదీలమార్పిడిని రాజకీయ సమావేశం చర్చించకపోతే, ఖైదీలకుగల భాధ్యతను శాశ్వతంగా ఇండియా వహించలేదనికూడా గమనించటం అవసరం" అని భారత ప్రతినిధి కృష్ణమీనన్ నేడు సమితి సమావేశంలో హెచ్చరించారు

రాజకీయ సమావేశంలో చైనా, ఉత్తరకొరియాలు పబలుగా వ్యవహరించగలవన్న నమ్మకం ఇండియాకు ఉన్నదని ఆయన ఉద్ఘాటించారు భారతి సేవలు తమబాధ్యతలను పక్షమంగా నిర్వహించగలవని హామీ ఇచ్చారు

"ఏ పరిష్కారమయినా ఉభయ పక్షాలు కలుసుకుని ప్రత్యక్షంగా సంప్రదించుకొనవలసి వుదరదు మిత్రరాజ్యాలతిరస్కార అమెరికా ప్రజల తో సంప్రదించదలచుకుంటే దానికి మారుగ ఉన్నది ఇందులో ఇతర దేశాలుకూడా తోడ్పడగలవు అని ఆయన చేసినసూచన సమితి పక్షాలను విశేషంగా ఆకర్షించింది

అమెరికన్ ఉద్దేశాల పట్ల సందేహం

కొరియాలో అమెరికన్ ఉద్దేశాల పట్ల సందేహాన్ని వెల్లడి చూస్తూ కృష్ణమీనన్ ఈవిధంగా అన్నారు

కొరియా రిపబ్లిక్ (దక్షిణకొరియా) ఆక్రమణలు కొరియా హద్దులను దాటి వెళ్లవని అమెరికా విదేశాంగమంత్రి అన్నారు కొరియాను ఏకం చేయటమే సమితి లక్ష్యమని చెప్పబడ్డది కనుక ఈవిషయమై కొంత వివేచనకరణ అవసరమవుతున్నది ఇప్పుడు కొరియాలో రెండు ప్రభుత్వాలున్నవి అసలు సంగతి అదే"

ఆటంబాంబులు, హైడ్రోజన్ బాంబులు

చిత్రపటాలచే అమాను షాయుధాలు కనుక వాటిని నిషేధించాలని మీనన్ అన్నారు

తటస్థరాజ్యాల చర్చకు అమెరికన్ ఆక్షేపణ

సాన్ఫ్రాన్సిస్, సెప్టెంబర్ 28: స్వదేశానికి తోడలదని చైనా ఖైదీలను కన్యూనిస్టు పోరణిలో ఉన్న ఒక కరపత్రాన్ని పంచి పెట్టినందుకు తటస్థరాజ్యాలకు మధ్యవర్తిత్వానికి పంపిన ప్రతిపాదనలను అమెరికా ఆక్షేపణ తెలియజేశారు. ఆకరపత్రం స్వదేశానికి తిరిగిరమ్మని నూరి పొస్తున్నదే కాని స్వేచ్ఛగా నిర్ణయించుకో వచ్చునని విషయాన్ని ఎత్తనే లేదనీ, అది మామూలు ఖైదీలకు పంపే పంచేసలవలె ఉన్నది కాని స్వదేశానికి తోడలదని ఖైదీలకు పంపే పంచేసలవలె లేదనీఅయనవిమర్శించారు

దక్షిణ కొరియన్ బెదిరింపు

కొరియా రాజకీయ సమావేశం విఫలమయితే యుద్ధం తప్పదని దక్షిణ కొరియా విదేశాంగమంత్రి చుంగ్‌చాన్ నేడు దక్షిణ కొరియాపార్లమెంటులో ప్రకటించారు

అమెరికాలో దక్షిణ కొరియా రాయబారిగా ఉంటూ ప్రస్తుతం పేరూలో వచ్చిన డాక్టర్ యంగ్ యుచాన్‌ను నిన్న రాత్రి ఒక అజ్ఞాత యువకుడు దేశంనుద్దే చేశాడనీ, ఆయన చెలరేగిలపాటు సంతం ఎక్కువలనీ వుంటుందనీ ప్రకటించబడ్డది

తెలుగు అగ్రరాజ్యాధిపతుల సమావేశం జరగాలి

సమితిలో కృష్ణమీనన్ సూచన

న్యూయార్క్, సెప్టెంబర్-28 ప్రపంచ సమస్యలను పూర్తిగా దర్శించి పరిష్కారం సాధించేనిమిత్తం తెలుగు అగ్రరాజ్యాల అధిపతులు సమావేశంకావాలని నేడు సమితి సర్వసభ్య సమావేశంలో భారత ప్రతినిధి కృష్ణమీనన్ నేడు సూచించారు

ఈవిషయమై సర్వరాజ్యాలు సమితే ఒక ప్రతిపాదన చేస్తే బాగుంటుందనీ అయితే దీనికోసం ఇండియా ఎటువంటి తీర్మానాన్ని ప్రతిపాదించబోవటంలేదనీ కేవలం ఒక సలహాగా మాత్రమే తానీసూచన చేశానని మీనన్ తెలియజేశారు

"అగ్రరాజ్యాధిపతుల సమావేశానికి ఇటీవల పోలియట్ ప్రధాని మాలెంకోవ్, అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్, బ్రిటిష్ ప్రధాని చర్చిల్ సూచనగా ఉపక్రమణచేయవున్నారు ప్రధాని చర్చిల్ ప్రతిపాదనను భారతప్రధాని పండిత నెహ్రూకూడా సమర్థించివున్నారు" అని కృష్ణమీనన్ అన్నారు.

బ్రిటిష్ ప్రధాని పునరుద్ఘాటన

లండన్ సెప్టెంబర్ 28: ప్రపంచ వైరధ్యాలను తగ్గించేందుకు అగ్రరాజ్యాధిపతుల సమావేశం జరపాలని తాను గడచిన మే నెలలో చేసిన సూచన విషయమై తానూ, తన పదవులూ భారతప్రధాని పండిత నెహ్రూకూడా సమర్థించివున్నారు" అని బ్రిటిష్ ప్రధాని చర్చిల్ నేడు ప్రకటించారు పార్లమెంటు లేబర్ సభ్యుడు టామ్ ఫిబ్రీస్ శనివారం వాడు ఒక ప్రకటన చేస్తూ, చర్చిల్ ప్రతిపాదనమీద ఏమీ చర్య కలిపించకపోవటం బట్టి ఆయన అమెరికా కాలు విమర్శకులు విముఖత వ్యక్తంచేశారని తానూ కారణాలని చెప్పవలసివస్తుందనీ అయితే ప్రతిపాదనలను పూర్తిగా బుట్టదాఖలు చేయటం మాత్రం జరగలేదని ఫిబ్రీస్ తన ప్రకటనలో సూచించారు.

"ప్రతిపాదనలను బుట్టదాఖలు చేయలేదని ఫిబ్రీస్ అన్నమాట నిజం అనియంలో మూలో సూక్ష్మ అభిప్రాయభేదాలున్నవనటం ఆబదం ప్రధాని చర్చిల్ అవాకోగ్యంవల్ల చెర్చుడా సమావేశానికి వెళ్ళలేక పోగా, ఆయన బదులు వెళ్ళిన లార్డ్ కాలిస్టర్ అగ్రరాజ్యాధిపతుల సమావేశాన్ని జరపటానికి విశ్వప్రయత్నాలు చేశారు కాగా లేక ప్రధానిగా వ్యవహరిస్తున్న బట్లర్ కూడ పార్లమెంటులో దానిని సమర్థించారు. అయితే ఆ ప్రతిపాదనకు అమెరికా, ఫ్రాన్సులను ఒప్పించటం అవాధ్యమైన తరవాత అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశాన్ని జరపటానికి బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించింది ఇందులో ప్రతి విషయంలోనూ ప్రభుత్వ ప్రతినిధులు ప్రధాని చర్చిల్‌తో సంప్రదింపులు జరిపి, ఆయన సమ్మతిని తీసుకున్నారు అని ప్రధాని కార్యాలయం నుంచి నేడు వెలువడ్డ ప్రకటన తెలియజేసింది

ఆటంబాంబులను నిషేధించాలి

"అగ్రరాజ్యాలు తమకే ఈవాడు కాంతి ఏర్పడటం అసాధ్యం కనుక ఈ రాజ్యాల అధిపతులు కలుసుకోవాలని ఇండియా ప్రతిపాదించింది ఈనాడు ఉభయపక్షాలు ఆయుధాల తగ్గింపుగురించి ప్రతిపాదించటంవల్ల, పరిస్థితి కొత్తవిధంగా తయారయిందని చెప్పవలసివుంటుంది హైడ్రోజన్ బాంబులు మొదలైన ఆటంబాంబులను నిషేధించాలని ఐక్యరాజ్యసమితే విస్పష్టంగా ప్రకటించవలసిన తరుణంవచ్చింది ఇట్లా ప్రకటించటంవల్ల మనం పెద్ద సమస్యను జేనీనీ పరిష్కరిస్తున్నామని అనుకోకుండా ఈ ప్రకటనను బలపరచవలసిందిగా అగ్రరాజ్యాలను మనం కోరాలి

ఇటీవల రాజకీయసంఘం కొరియా రాజకీయసమావేశంపై జరిపిన చర్చను గురించి ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ చెప్పినమాటలు తమను న్యూనతపరుస్తున్నట్లుగా దక్షిణ అమెరికా రాజ్యాలు భావిస్తున్నవని తెలుస్తున్నది కాని నెహ్రూ ప్రకటనలో ఎక్కడాన్నీ న్యూనతపరిచే ఉద్దేశమే లేదు

ఆసియాలో మూడోవంతుకు సమితిలో స్థానం లేదు

ప్రస్తుతం సమితిలో అన్నిప్రాంతాలకూ సరిఅయిన ప్రాతినిధ్యంలేదు దీనిని సాధించటంకోసం ప్రపంచాన్ని ఇంకా చీలదీసే ఉద్దేశమేదీ మాకు లేదుకాని ప్రస్తుత ప్రాతినిధ్యపద్ధతి వల్ల ఆసియాలో మూడోవంతుకు ప్రాతినిధ్యం లేకుండాపోతున్నది ఈ విషయమై మేము సర్వత్రా అర్థనా నిర్వర్తయసంఘ విచేదకను సవాలుచేయబోతున్నాము

బర్మాలో కొమింటాంగ్ బలాలు

ఈనాడు బర్మాలో కొమింటాంగ్ గెరిల్లాలు యథేచ్ఛగా విహరిస్తున్నారు సమితిలో సభ్యత్వంఉన్న ఒకదేశ స్వాతంత్ర్యాన్ని తిరస్కరిస్తూ మరొక దేశం సేనలను పంపినప్పుడు, దానిని అడ్డగించటానికి ఏమీచేయకపోయిందంటే, ఇది చాలా శోచనీయమయిన విషయమేనని చెప్పాలి బర్మాకు కొప్పికలిగించేది ఇండియానుకూడా కొప్పుస్తుంది

ఈవాడు దక్షిణాఫ్రికాలో జాతి సంఘర్షణ అని చెప్పబడేది నిజానికి ఒకజాతిపై మరొకజాతి జరుపుతున్న దురాక్రమణే' అని ఆయన వివరించారు.

మద్రాసు మంత్రుల శాఖల పునర్విభజన

అక్టోబరు 1 నుంచీ కొత్తఏర్పాట్లు అమలు

మద్రాసు, సెప్టెంబరు 29: ఆంధ్ర మంత్రుల శాఖలమార్పు అక్టోబరు 1 వ తేదీనుంచి అమలులోకి వస్తున్నందున వారు ఇంతవరకు నిర్వహించిన ప్రభుత్వశాఖలను తాత్కాలికంగా మద్రాసు ముఖ్యమంత్రి ఈవిధంగా మద్రాసు మంత్రులకు ప్రస్తుతశాఖలకు తోడు అప్పగించారు

మంత్రి సి సుబ్రహ్మణ్యం: విద్యా సమాచారం, శ్రీ ఎం ఎ మాణిక్యవేలు నాయకర్: వాణిజ్యపన్నులు గ్రామోద్ధరణ, శ్రీ ఎ బి షెట్టి వ్యవసాయం, శ్రీ కె పి కుట్టికృష్ణనాయర్: స్థానిక స్వపరిపాలనశాఖ, డా॥ ఉడిమి కృష్ణారావు సహకారం రామ్నాడు రాజా పి డబ్ల్యు డి శాఖలు

పండిత నెహ్రూ రాక అనంతరం మద్రాసు మంత్రివర్గ విస్తరణ ఉండగలదనీ అది అయ్యాక ఈ శాఖలు పునర్విభజన జరుగగలదనీ తెలుస్తోంది

మద్రాసు సెక్రటేరియట్‌లోని 12 శాఖలను 9 శాఖలకు తగ్గిస్తున్నారు విద్యాభోగ్య, సాంఘిక స్వపరిపాలన శాఖలను ఒకటిగా చేరుస్తున్నారు ఈ ఏర్పాటు పెండింగ్ పనులన్నీ పూర్తిగాగగలదని తెలుస్తోంది

కర్నూలుకు ప్రయాణం

మద్రాసు సెప్టెంబరు 29 ఆంధ్ర పత్రిక సంపాదకులు శ్రీ కె వెంకటేశ్వరప్రభాద్, మద్రాసు ప్రభుత్వ సహాయ పునర్నిర్మాణ మంత్రి బులుసు ప్రభాకర పటాభిరామారావు, మొపలిగంటి తిరుమలరావు ప్రభృతులు నిన్నను మద్రాసులో బయలుదేరి అక్టోబరు 1 వ తేదీ ఆంధ్రరాష్ట్ర అవతరణోత్సవంలో పాల్గొనడానికి కర్నూలు వెళ్లారు

బళ్లారి సెషన్స్‌జడ్జికి సెలవు

మద్రాసు, సెప్టెంబరు 29: బళ్లారి జిల్లా సెషన్సుజడ్జి సి ఎస్ చౌదరిగారికి అక్టోబరు 1 నుంచి రిటైరయ్యే వరకు సెలవు ఇవ్వబడింది

బళ్లారి కోర్టు

సెప్టెంబరు 29

కాల దత్తత

చెల్లనేరదనే బిటిషన్ హైకోర్టు తోసివేత

మదరాసు, సెప్టెంబరు 29: అదోని రాయదుర్గం, ఆలూరు తాలూకాలు మినహాయించి మిగతా బళ్లారిజిల్లాను మైసూరుకు అప్పగించేటట్టు ఆంధ్ర రాష్ట్ర చట్టం (1953) లోని నిబంధనలు క్రమ విరుద్ధమని సవాలుచేస్తూ అట్ట అప్పగింతని జరగకుండా తగిన ఉత్తరువు జారీ చేయాలని ముదరాసు హైకోర్టులో బళ్లారి మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ముల్లంగి దొడ్డబసప్ప కాంగ్రెస్ గారు కోరుతూ దాఖలుచేసిన రిట్ పిటిషనును న్యా॥ గోవిందమీనన్ గారు త్రోసివేస్తూ యీ దినం తీర్పు యిచ్చారు

మొసాదిక్ పై చార్జిషీటు తయారు

పర్యాప్రధాని జహీదీకి జ్వరం

టెహరాన్ సెప్టెంబరు29 పర్షియా పూర్వప్రధాని డాక్టర్ మొహమ్మద్ మొసాదిక్ పై తేలుసుకోవలసిన సంగతులను తెలుసుకోవడం పూర్తిఅయినప్రాసిక్యూటర్లు ఇప్పుడు అయనపై చార్జిషీటు తయారుచేయడంలో నిమగ్నులైవున్నారు

మొసాదిక్ అనుచరులను మూడు వర్గాలుగా చేసి వారిపై విడివిడిగా విచారణ జరిపిస్తారట

మొసాదిక్ అధ్యక్షతన కొనసాగుతున్న జాతీయోద్యమాన్ని ఇంకా బలపరిచే అధికారులు కొందరు తాము మొసాదిక్ [illegible] యులుగా [illeg

విదేశీయ ప్రయోగమైన
డీ గోల్ ఇంక్
(రిజిస్టర్డు)ను
ఎల్లప్పుడూ వాడుడు
అన్ని రంగుల కలములకు
అత్యుత్తమమైన నీరా
సర్వవిధములకు తులైన నీరాలకు
దయాల్‌బాగ్ ఇంక్ ఫాక్టరీ
కాకినాడ

వేలము నోటీసు
గుంటూరు లాంమ్ పోస్టు లైన్‌స్టాక్ ఫార్మ్ పైజాకు చెందిన సుమారు 50 గోణి ముద్రా జాతి ఉలవలు పద్దెలు తేదీ 10 1953 తేదీ మ॥ 2 గం॥ల వరకు పొరము ఆవరణలో నే యెటి వేలంలో యివ్వబడును వేలము షరతులు వివరములు పొరము ఎదుట ఎరింపెండెంటు గారి ద్వారా తెలిసి కొనవచ్చును
వేలపులను యే వర్కింగు దినము నైనా తనిఖీచేసికొనవచ్చును
సూపరింటెండెంటు

దక్షిణ రైల్వే

మద్రాసుజిల్లా, పెరంబూరు నందు క్లాస్ IV సిబ్బందికి 4 యూనిట్ల రెండంతస్తుల టైపు నివాసగృహములు కట్టుటకు టెండర్లు

1953 అక్టోబరు 21 తేది బుధవారము 12 గంటలలోగా తమఆఫీసుకు వచ్చు, రీజనల్ ఇంజనీరు దక్షిణ రైల్వే, రాయపురం మద్రాసు 13 వారు వేలువేసిన కవరులో టెండర్లు పంపవలెను టెండర్లు తెరచుట చేయబడును

టెండర్లు తమ టెండరుతో ఇన్‌కంటాక్సు, సేల్సుటాక్సు పన్ను సర్టిఫికేటు కూడా దాఖలు చేయవలెను

టెండరు వారిందరు రు 1 200/- లు అక్టోబరు 20 తేది మంగళవారం లోపల రీజనల్ ఆఫీసు నందు సెంట్రల్ రీజన్, మద్రాసు వారివద్ద అడ్వాన్సుగా చెలించ వలెను

పనియొక్క సుమారు డిపాజిటు రు 61,000/-

రీజనల్ ఇంజనీరు, తక్కువ టెండరును గాని మరియే టెండరును అంగీకరించు బాధ్యతవహింపరు

WAS పావస్



12065
"క్రోమ్ ప్లేట్ బ్యాక్
వాటర్‌ప్రూఫ్ షాక్ ప్రూఫ్
17 జాయల్సు రు 112/
REH WATCH SERVICE
BOMBAY 4

సంహ లేహ్యము
సంగారు వేర్పబడినది మేహము, విక్కాక, విస్తృత్వ పుట్టి పట్టుమును పరిచి బలము శాంతిని వీర్యవృద్ధిని గలిగించు పరమప్రసాదము— రు 3 4 0 పోస్టేజి 15 అణా పని "ఆయుర్వేదసమాజం" పి, నెల్లూరు జిల్లా



విదేశాలకు తరిగి గోధుమపిండి ఎగుమతి

మార్కెట్ల స్వాధీనానికి ప్రయత్నం

బొంబాయి, సెప్టెం 28: పండ్రెండేండ్లు అనంతరం భారతదేశం మళ్ళీ విదేశాలకు గోధుమపిండి ఎగుమతి చేయ ఆరంభించింది బర్మాకు పర్షియన్ గల్ఫుకు నావలలో పిండి వెళ్లింది

యుద్ధానికి పూర్వం ఈజిప్టు మున్నగు అరబ్బీ దేశాలలోను ఎర్రసముద్రపు రేవులలోను ఆస్ట్రేలియన్ గోధుమలు భారతదేశమునుంచి వెళ్లిన పిండి భాగా అమ్ముడు పోతూ వుండింది ఈ మార్కెట్లను ముఖ్యంగా ఆస్ట్రేలియా కొంతవరకు అమెరికా వశపరచుకున్నవి

యుద్ధ కాలంనుంచి భారతదేశానికి గోధుమలలోటు యేర్పడి వున్నది ఐనప్పటికి విదేశీయ మార్కెటను వశపరచుకోడానికి భారతదేశం ప్రయత్నిస్తున్నది ఈ విధానమును అనుసరించి గోధుమపిండిని ఎగుమతి చేయడానికి ప్రభుత్వం వారు మిల్లులకు అనుమతి యిచ్చారని తెలుస్తున్నది పిండి చేయడానికి ఉపయోగించే గోధుమలను దిగుమతి చేస్తామని మిలులు వాగ్దానం చేయాలి ఇలా వాగ్దానం చేసిన వారికే పిండి ఎగుమతి చేయనిస్తారు ఐనప్పటికి శీఘ్రంగా ఎగుమతి చేయడానికిగాను ప్రభుత్వం వారు తమ నిల్వలనుండి మిల్లులకు గోధుమలు సరఫరా చేస్తారు ప్రభుత్వం సరఫరా చేసిన గోధుమలను మిల్లులు తాము ఎగుమతి చేసిన ధాన్యంతో భర్తీచేయాలి మిల్లులు ప్రభుత్వానికి గోధుమలు అప్పగించి పిండి ఎగుమతి చేయాలి ఇలా ఎగుమతి చేయనిస్తారు ఐనప్పటికి శీఘ్రంగా ఎగుమతి చేయడానికిగాను ప్రభుత్వం వారు తమ నిల్వలనుండి మిల్లులకు గోధుమలు సరఫరా చేస్తారు ప్రభుత్వం సరఫరా చేసిన గోధుమలను మిల్లులు తామే ఎగుమతి చేసిన ధాన్యంతో భర్తీచేయాలి మిల్లులు ప్రభుత్వానికి గోధుమలు అప్పగించి పిండి ఎగుమతి చేయాల్సి వున్నది ధరలు తక్కువగా వుంటే గాని మార్కెట్లు మళ్లా మనవశం కావు

ప్రారంభంలో భారతదేశం నష్టపడవలసి వస్తుంది ఐనప్పటికి యింధనపల్లకొనుగోలుచేసే దేశాలవారి మన స్వాధీనంలో చాలా మార్పులు గమనిస్తుంది ఆ దేశాల్లో భారతదేశపు పిండిపోటీ చేయడంవల్ల ధర చాలా తగ్గుతుంది భారతదేశపు పిండివల్ల వారికి లాభం కలిగినప్పుడు దీనికధరకు భారతదేశానికి లియ్యంలభించే అవకాశం వుంటుంది అని ఎగుమతి దార్లు భావిస్తున్నారు

సూచనను అంగీకరించినట్లు తెలుస్తున్నది

ఇప్పుడు కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాల వద్ద పుష్కలంగా గోధుమలు వున్నవి

హెచ్చుధరకు దిగుమతి చేసుకున్న గోధుమలను విడుదల చేయడానికిన్నీ నష్టమయిపోయిన విదేశీయ మార్కెట్లను తిరిగి వశపరచుకోడానికిన్నీ ప్రభుత్వంవారు ఈ ఎత్తు ఎత్తారని పత్రికలవారు అంటున్నారు

యుద్ధానికి పూర్వం భారతదేశం సెలకు 10 వేల టన్నుల గోధుమ పిండిని, ముఖ్యంగా మధ్యప్రాచ్యానికి ఎగుమతి చేసూ వుండెను ఈ మార్కెటు యిప్పుడు ఆస్ట్రేలియా వశమైంది భారతదేశ గోధుమపిండి మిందట ఈ మార్కెట్లలోనికి ప్రవేశించి, తరువాత ఆస్ట్రేలియాతో పోటీ చేస్తుందని ఒక ప్రముఖ పిండిమిల్లు యజమాని అన్నారు

భారతదేశపు పిండి బాబలలో బయలుదేరగానే ఆస్ట్రేలియా పిండి ధరలు చాలా తగ్గించింది ఆస్ట్రేలియాతో భారతదేశం పోటి చేయడం కష్టమని భారతదేశ ఎగుమతిదార్లు భావిస్తున్నారు కారణం, భారతదేశం గోధుమలను దిగుమతి చేసుకుని, దాన్ని పిండిచేసి ఎగుమతి చేయాల్సి వున్నది ధరలు తక్కువగా వుంటేగాని మార్కెట్లు మళ్లా మనవశం కావు

ప్రారంభంలో భారతదేశం నష్టపడవలసి వస్తుంది ఐనప్పటికి యింధనపల్లకొనుగోలుచేసే దేశాలవారి మన స్వాధీనంలో చాలా మార్పులు గమనిస్తుంది ఆ దేశాల్లో భారతదేశపు పిండిపోటీ చేయడంవల్ల ధర చాలా తగ్గుతుంది భారతదేశపు పిండివల్ల వారికి లాభం కలిగినప్పుడు దీనికధరకు భారతదేశానికి లియ్యంలభించే అవకాశం వుంటుంది అని ఎగుమతి దార్లు భావిస్తున్నారు.

క్రీడారంగం

దేశంలో క్రికెట్ శిక్షణకు మంకడ్

నేషనల్ స్పోర్ట్స్ క్లబ్ నిశ్చయం

బెంగుళూరు, సెప్టెంబరు 28 — దేశంలో క్రికెట్ ఆటలో శిక్షణ నిస్తానే నిమిత్తం ఈ ఏడాదికి ముప్పయ్ఏడ్డి భారతీయ క్రికెట్ యోధుడు వినూమంకడ్‌నూ బ్రిటిష్‌యోధుడు జోహార్డ్ శాఫ్‌నూ నేషనల్ స్పోర్ట్స్ క్లబ్ నియమించినట్లు తెలుస్తున్నది ఈ నిపుణులను దాదాపుగా ఒక నెలరోజులపాటు ఏరాష్ట్ర సంఘమైనా ఉపయోగించుకు నేందుకు నేషనల్ క్లబ్ అంగీకరిస్తుంది అప్పటి ఖర్చులను మాత్రం రాష్ట్రసంఘాలే భరించవలసి వుంటుంది

రైల్వేల ఫుట్‌బాల్

ఖరగ్‌పూర్, సెప్టెంబరు 28: — ఈవేళ ఇక్కడ జరిగిన అఖిలభారత రైల్వేల ఫుట్‌బాల్ ఫైనల్సులో సెంట్రల్, తూర్పు రైల్వేలు పరిసమానంగా ఆడి చెరొకగోలుతో డ్రా చేసినవి తూర్పు రైల్వేజట్టులో పేడ్ లెఫ్ట్‌బరాలు, రైట్ బాక్ గారర్ భాగా ఆడారు సెంట్రల్ జట్టులో పీటీ కప్ప హ్యామి భాగా ఆడారు ఈ స్టార్ల తరువు ఫోర్, సెంట్రల్ తిరుగుడు కప్పహ్యామి చెరొక గోలు చేశారు

ట్రోఫీని ఉభయ పక్షాలూ చెరి 6 నెలలపాటు ఉంచుకోవాలని నిర్ణయించబడ్డది

నార్జోన్ యూనివర్సిటీల ఫుట్ బాల్

అలహాబాద్, సెప్టెంబర్ 28 నార్ జోన్ యూనివర్సిటీల ఫుట్ బాల్ ఫైనల్సులో పోటీచేస్తున్న కలకత్తా గౌహాటి యూనివర్సిటీలు నేడిక్కడ డ్రా చేసినవి (2-2) తిరిగి రేపు ఆట జరుగుతుంది

విశాఖపట్నం క్రికెట్

విశాఖపట్నం సెప్టెంబర్ 28: ఇక్కడ జరుగుతున్న మేజర్ ఎల్డీన్ మెమోరియల్ క్రికెట్ టూర్నమెంటులో విన్న జరిగిన సెమిఫైనల్సు పోటీలో మిసెస్ ఎ వి ఎన్ కాలేజి ఆంధ్రా మెడికల్ కాలేజిని ఓడించింది ఫైనల్సులో ఎ వి ఎన్ కాలేజి కాకినాడ పి ఆర్ కాలేజితో పోటీ చేస్తుంది

ఎ వి ఎన్ × ఆంధ్రా మెడికల్ మొదట ఇన్నింగ్స్—ఎ వి ఎన్ 228 ఆంధ్రా మెడికల్ 101, రెండవ ఇన్నింగ్స్—ఎ వి ఎన్ 6 వికెట్లకు 81, ఆంధ్రా మెడికల్ ఓటమిని అంగీకరించింది

ఎ వి ఎన్ మొదటఇన్నింగ్స్‌లో రాజపేరాం 90 పరుగులు చేశాడు ఆంధ్రా మెడికల్ బౌలర్ లలో బాగేశ్వరాబు 65 పరుగులకు 5 వికెట్లు తీసుకున్నాడు ఆంధ్రామెడికల్ మొదటి ఇన్నింగ్స్‌లో సైనూర్యరావు 44 పరుగులు చేశాడు ఎ వి ఎన్ బౌలర్ లలో జి రామచంద్రరావు 34 పరుగులకు 5 వికెట్లూ రాజసింహం 70 పరుగులకు 3 వికెట్లనూ తీసుకున్నారు

(స్వ వి)

'వస్త్రోత్పత్తి తగ్గించరాదు'

మిల్లుకార్మికుల నిర్ణయం

అహమ్మదాబాదు సెప్టెంబరు 28 బట్టలఉత్పత్తి తగ్గించడానికి ఇక్కడి మిలుయజమానులు చేసిన ప్రతిపాదనకు కార్మికసంఘం ఒప్పదలచలేదు ఈ విషయమై నిర్ణయించవలసింది భారతప్రభుత్వమనీ కనుక ఈ ప్రతిపాదనను వారికి పంపవలసిందనీకూడా కార్మికసంఘం యజమానులసంఘానికి తెలియచేసింది

మిల్లులలో భారాలబట్ట నిడుదలకాకుండా నిలిచిపోయి వున్నందున ఉత్పత్తి తగ్గించడానికి ఒప్పుకోవలసిందనీ అందుకు రోజువారీ షిఫ్టులలో రెండుగంటలపేపు పని తగ్గించడానికి గానీ, లేదా వారానికి మరోరోజు సెలవుకుగానీ ఒప్పుకోవలసిందనీ యజమానులసంఘం కార్మికసంఘానికి లోహాయకారిగా సూచించింది కార్మికసంఘం జవాబుపై యజమానులసంఘం ఇంకా ఎట్టి నిర్ణయం చేయలేదు

గద్వాలలో నెహ్రూకు సమ్మానం ఏర్పాట్లు

గద్వాల, సెప్టెంబరు 26 ఆంధ్రరాష్ట్రావతరణోత్సవాలకు ప్రధాని నెహ్రూ కర్నూలు జిల్లా సందర్శనంలో ఆయన ప్రయాణంచేసే ప్రత్యేకరైలు గద్వాల స్టేషన్‌లో 12 నిముషాలు ఆగనున్నది అప్పుడు గద్వాలపౌరులు తిరుపతి పండితనెహ్రూకు స్టేషన్లో సమ్మానం జరుగనున్నది అందుకుగాను ఇక్కడి రైలు స్టేషనులో వేదిక అలంకరణ మొదలయిన పనులు చురుగా జరుగుతున్నాయి ప్రధాని నెహ్రూ దర్శనం అదరికీ లభించడానికి వీలుగా స్టేషనో 15 అడుగుల ఎత్తున వేదిక నిర్మిస్తున్నారు

కమ్యూనిస్టు దేశాలతో పశ్చిమరాజ్య సంబంధాలు

అమెరికాపట్ల నిరసన తీర్మానానికి బ్రిటిష్ లేబర్ పార్టీ తిరస్కారం

మాంచెస్టర్, సెప్టెంబరు28: కమ్యూనిస్టుదేశాలతో పశ్చిమరాజ్యాలకు ఉండే సంబంధబాంధవ్యాలపట్ల అమెరికా అనుసరిస్తున్నవిధానాన్ని నిరసిస్తూ ఈవేళ ఇక్కడి బ్రిటిష్ లేబర్ పార్టీ సమావేశంలో జామపత్రి ప్రతినిధులు తీర్మానాలుప్రతిపాదించారు కాని సమావేశం అధిక సంఖ్యాబలంతో వాటిని నిరాకరించింది

జామపత్రి ప్రతినిధుల తీర్మానాలు అమెరికా కమ్యూనిసు దేశాల మీద హెచ్చిస్తున్న ప్రచ్ఛన్న యుద్ధాన్ని, తూర్పు పశ్చిమ జ్యాల వ్యాపారం మీద విధించిన నిర్బంధాలనూ విమర్శిస్తున్నవి

తూర్పు-పశ్చిమ రాజ్యాల మధ్య నిర్వర్తి ప్రతిస్పందినను తొలగించటానికి పశ్చిమార జ్యాలు ముందడుగు వేయవందుకు విచారాన్ని వెల్లడిస్తూ పార్టీ కార్యవర్గం ప్రతిపాదించిన విధానాన్ని సమావేశం ఆమోదించింది.

జామపత్రి ప్రతినిధులు ఒక్క ప్రతిపాదనను ఏవిధంగా నయినా సెగిందటానికి ప్రయత్నించారు బ్రిటిష్ పరిశ్రమల్లో ఎక్కువభాగం ఆయుధోత్పత్తి కోసం వినియోగించటం వల్ల అమెరికా మీద ఆధారపడవలసిన దుస్థితి ఎక్కువయిందనీ కాబట్టి వెంటనే ఆయుధోత్పత్తి తగ్గించాలనీ అదిప్రతిపాదించింది ఇట్లాగే కమ్యూనిస్టు దేశాలతో వ్యాపారం మీద అమెరికా విధించిన ఆంక్షలవల్ల బ్రిటన్ ఆర్థికంగా బాధనమయి బాధపడ్డున్నదని, ఆ ఆంక్షలను తొలగించాలనీ కోరుతున్న మరొక తీర్మానం కూడా ప్రతిపాదించబడ్డది బర్మాలో కార్యవర్గ సభ్యులు మిస్ హెర్బిసన్ మాటాడుతూ ఈ వ్యాపార ఆంక్షలను బ్రిటిష్ లేబర్ ప్రభుత్వమే విధించిన ఎంగతిని ఉదహరించింది తీర్మానాలు ఓడిపోయినవి

బ్రిటన్‌లో లేబర్ పార్టీ పలుకుబడి

ఇటీవల పార్టీ జరిపిన గాలప్‌పోల్ ఫలితంగా బ్రిటన్‌లో లేబర్ పార్టీపట్ల ప్రజల ఆభిమానం పెరుగుతున్నట్లు తెలిసిందని సమావేశంలో ప్రకటించింది ఈ క్షణంలో ఎన్నికలు జరిగితే బ్రిటిష్ ప్రజల్లో 47½% లేబర్ పార్టీకి, 44½% కన్సర్వేటివులకూ పోటు చేస్తారని ఆపోల్ వల్ల తెలిసింది

పార్టీ ఐక్యతకు విజ్ఞప్తి

పార్టీ అధ్యక్షుడు ఆరర్ గ్రీన్‌వుడ్ సమావేశాన్ని ప్రారంభిస్తూ పార్టీ గొప్ప వారసత్వం, బాధ్యతలు, మితవాదులూ ఎడం కావాలని విజ్ఞప్తి చేశారు

పోలియట్ యూనియన్‌తో ఉన్నతాధికార సంప్రదింపులు జరపాలని బ్రిటిష్ ప్రధాని అట్లీ చేసిన ప్రతిపాదనను గ్రీన్‌వుడ్ సమర్థించారు బ్రిటన్ బలపడాలన్నా, స్వదేశంలో సమాజాన్ని మార్చు చేయాలన్నా ఆరికంగా మొదట బలపడాలనీ వర్కింగ్ ప్రాంతాలకు ఎక్కువగా యంత్రాలు తగిలి ఎగుమతి చేయాలనీఅన్నారు

ఎన్నికలు వచ్చే వరకు జరగవచ్చునని విధాన నిర్ణయ సంఘాధ్యక్షుడు జేమ్స్ గ్రిఫిత్ పార్టీ నూతన విధానాన్ని ప్రతిపాదిస్తూ సూచించారు

దేవాలయాలలో హరిజన ప్రవేశం

జిల్లా అధికారులకు బీహారు ప్రభుత్వ తాఖీదు

పాట్నా, సెప్టెంబరు 28 తమతమ అధికారం క్రిందవున్న ప్రాంతాలలో హరిజనులు దేవాలయాలలోనికి ప్రవేశించడానికి, పూజా పునస్కారాలు చేయడానికి అడ్డు అడ్డంకులు లేకుండావు చేటట్లు చూడాలనీ ఆటంకాలు కలిగించేవారిపై కానవాల్సిన చర్యలు తీసుకోవాలనీ బీహారు ప్రభుత్వంవారు జిల్లా మేజస్ట్రేటులూ, సబ్‌డివిజనల్ ఆఫీసర్లకు ఉత్తరువులు జారీ చేశారు

పత్రికారచయితల ధర్మాల నిర్వచనం

కాంగ్రెస్ కార్యదర్శి హర్షం

బాగపూరు, సెప్టెంబరు 28: యూనియన్ భారతి పత్రికా సంపాదకుల సభవారు పత్రికారచయితల ధర్మాలను నిర్వచించినందుకు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అనంతశయనం హర్షం వెలిబుచ్చారు ఈ ధర్మాలను పత్రికారచయితలందరు అనుసరిస్తారని ఆయన ఆశించారు.

"కొన్నిచోట్ల విఫలమైందని మద్యనిషేధం రద్దుచెయ్యరాదు"

మంత్రి పలనిస్వామి గౌండర్ హితవు

(ఆంధ్ర పత్రిక విలేఖరి)

కర్నూలు, సెప్టెం 28 మద్యనిషేధమును దేశవ్యాప్తముగ అమలు జరిపే ముందు అంచలమీద అమలు జరిపి పరిశీలించటం వాంఛనీయమనీ అయితే దురదృష్టవశాత్ అధికారులకు ప్రజల సహకారం సంపూర్ణముగ లభించ గలదనే భ్రమతో రాజకీయ పక్షాలవల్ల దేశ వ్యాప్తముగ మద్యనిషేధం అమలు జరపబడిందనీ పదరసు ప్రభుత్వం మద్యనిషేధ మంత్రి శ్రీ పి పళనిస్వామి గౌండర్ అన్నారు

శ్రీ గౌండర్ నిన్న మధ్యాహ్నం ఇక్కడ జరిగిన జిల్లా మునిసిపల్ రహదారి బంగళాలో జరిగిన కర్నూలుజిల్లా మద్యనిషేధ సలహాసంఘం సమావేశానికి అధ్యక్షతవహించారు

జిల్లా విద్యా శాఖ ఉద్యోగి శ్రీ జి రంగారెడ్డిగారు 1953 ఆగస్టు ఆఖరు వరకు జరిగిన జాలుగు నెలల పనినీ సమీక్షిస్తూ మద్యనిషేధం నేరముల ఆచూకీ ప్రమాణం పెరిగిందనీ పంచాయతీ పర్కిట్లో దొంగతీత లేకపోయినా దొంగసారా వంట అందుకు సంబంధించిన నేరాలు వున్నాయన్నారు ఎంతో ప్రయత్నించినా దొంగతీత దొంగసారా వంట అదుపులోకి రాలేదు మద్యనిషేధం నేరాలకు అరెస్టు చేయబడినవారు చాలమంది పలుకుబడిగలిగిన వారు కావటంతో వారు ఏజంట్లు గవుంటున్నారు ధనవంతులు పేదవారికి కోజా వారి కూలీ ఇచ్చి నేరం చేయించి వారి సలహ పచ్చే లాభమును పొందుతున్నారు నేరంచేసే లైసుకు పెట్టిన వారి కుటుంబాలను కూడ వీరు పోషిస్తున్నారు ఈ నేరాలు లెయిల్ ఇచ్చే నేరాల క్రిందికి వస్తున్నందున ఈ అవకాశం తీసుకొని ఘోరాన్ని లెక్కచేయకుండా చట్ట ఉల్లంఘన జరుగుతోంది దోపిడీలు, గృహదహనాలకు దిడిపి జనం నేరములను ఎట్టి ఇవ్వటంలేదు ప్రాసిక్యూషన్ సాక్షులను కూడా నేరస్తులు తమవైపుకు త్రిప్పుకుంటున్నారు శీఘ్రముగ, కఠినశిక్షలు విధించని ఎడల నేరాన్వేషణ పనికి విలువ వుండదు నివేదిక కాలంలో కర్నూలు పర్కిలుకు చెందిన గూడూరులో ఒక కేసులో దౌర్జన్యం జరిగింది మద్యనిషేధ పబ్ ఇన్‌స్పెక్టరుకు స్వల్పంగా గాయాలు తగిలాయి నేరస్తునిపై కేసు పెట్టబడి పబ్ మాజిస్ట్రేటువద్ద విచారణ జరిగింది మద్యనిషేధ చటంనుండి మినహాయించ బడిన చెంచువారి అడవుల్లో దొంగతనంగా సారాకాచి బయట అమ్ముతున్నారు వారు కొకాలను దుర్వినియోగం చేసి వ్యాపారం చేస్తున్నారని రంగారెడ్డిగారు తెలియజేశారు

అవధికారి పక్షుడు శ్రీ జాగప్ప కూలీలకు నిర్దిష్ట ప్రమాణాలలో కల్లును సప్లయిచేయాలనీ అందువల్ల వచ్చే ఆదాయమును కూలీల పిల్లలు, వారిమీద ఆధారపడినవారి ఆర్థికాభివృద్ధికి వినియోగించాలనీసూచించారు

జిల్లా కలెక్టరు శ్రీ పి వి మాధవరావుగారు మద్యనిషేధం చటంక్రింద నేరాలకు పోలీసు మద్యనిషేధం శాఖలను బాధ్యులుగ చేస్తూ వుత్తర్వులు వెళ్ళాయని తెలియజేశారు

శ్రీ యం సుబ్బారెడ్డి (యం యల్ ఎ) తిరవాతి మాట్లాడుతూ మద్యనిషేధం చట్టం అమలుకు ప్రజలు సహకరించటంలేదన్నారు

మద్యనిషేధ మంత్రి మాట్లాడుతూ మద్యనిషేధమును దేశం అంతా ఒక్కసారిగ అమలు జరపకుండా అంచెల మీద అమలు జరిపి వుండవ సిందనీ అయితే రాజకీయ పక్షాలవల్ల దేశవ్యాప్తముగ అమలు జరుపవలసివస్తిందనీ అన్నారు. కొన్నిచోట్ల విఫలమైందని మద్యనిషేధమును రద్దు చేయకూడదు మద్య నిషేధం వివిధప్రాంతాల్లో అనేకవిధాలుగ జయప్రదమైంది మద్యనిషేధం చటం క్రింద కేసులు శీఘ్రంగా పరిష్కారం అవుటకు వీలుగా చట్టమును సంస్కరించుట అవసరం ప్రభుత్వం సమాజాభివృద్ధి విధింపు గురించి పరిశీలించింది కొని రాజ్యాంగంక్రింద విధించుటకు వీలు లేకపోయింది అని అన్నారు శ్రీ పళనిస్వామి గౌండర్

మద్యనిషేధ పలహా సంఘములలో స్త్రీలను సభ్యులుగ చేర్చుటలేదని కూడా మంత్రిగారు సూచించారు

కమిటీ సమావేశానికి ముందు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ కనీసం ప్రస్తుతిలు ప్రభుత్వం అధికారంలో వున్నంతవరకు పరిశీలనదరు రాష్ట్రంలో మద్య నిషేధం అమల్లో వుండగలదని నూతన ఆంధ్ర రాష్ట్రంలో కూడ మద్య నిషేధం అమల్లో వుండగలదని ఆశిస్తున్నట్టు మద్యనిషేధ మంత్రి శ్రీ పళనిస్వామి గౌండర్ చెప్పారు దొంగ సారా వంటకు ఆర్థిక ఎరిపిలులు కారణమనీ రాయలసీమలో కంటె పర్కాలలో గీత వారిలో నిరుద్యోగం ఎక్కువగ వుందని కూడా వారు అన్నారు

ప్రజాసభ సమావేశం

న్యూఢిల్లీ సెప్టెంబరు 28: పశ్చిమ ప్రజాసభ సమావేశం నవంబరు 16 సోమవారం అపరాహ్నం 1 30 కి జరుగుతుందని పార్లమెంటు కార్యాలయంవారు ప్రకటిస్తున్నారు

పాక్ న్యాయశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి

బహిరంగసభ తీర్మానం

కరాచీ సెప్టెంబర్ 28 పాకిస్తాన్ న్యాయశాఖ మంత్రి ఎ కె ప్రోహాని బర్తరఫ్ చేయాలని ఇవ్వాళ ఇక్కడ జరిగిన బహిరంగసభలో తీర్మానించారు అక్టోబరు 3 న ప్రోహీ వ్యతిరేక నినాదాలు జరపాలని పాకిస్తాన్ ముసిమలను కోరుతూ కూడా తీర్మానించారు

పాకిస్తాను కు రాష్ట్రాలకు రాజ్యాంగం తయారు చేసింది ప్రోహేనని పాకిస్తాన్ పత్రికలు వ్రాశాయి ఈ సభలో ఆ రాజ్యాంగాన్ని దుయ్యబట్టారు ఇందులోనమే జరిగిన ఈసభలో ఇదివరకు పాక్ పరిశీకులు మంత్రిగా వుండిన అబుర్ రాజ్ విస్టార్ ఉపన్యసిస్తూ కాశ్మీర్ విషయంకి పాక్ ప్రజలు బలత్కారం పెంపొందించు కోవాలన్నారు ఈవిషయమై పరిష్కారానికి రావడంలో పాక్ ప్రభుత్వానికి ఎట్టి ప్రతిబంధకాలూ కలిగించ రాదన్నారు

నెహ్రూ కరాచీ వచ్చినప్పుడు ఆయనకు అఖండమైన స్వాగతం ఇవ్వడం పాకిస్తాన్ దౌర్బల్యంగా భారతదేశంలో భావింప బడడం దురదృష్టమనీ నెహ్రూ కరాచీలో జాగారగడ, హైదరాబాదు సమస్యలు 'విస్మృతిధ్యాయాలు' అవడం తమకు కష్టం కలిగించిందనీ ఈ లెక్కను నెహ్రూ ఎప్పుడు ఒకరోజున కాశ్మీరుకూడా 'విస్మృతాధ్యాయమే అవవచ్చు నని అట్టిది జరగకుండా చేయాలనీ కూడా నిపార్ అన్నారు ఈఎథ జమయత్ వుల్ ఉలేమా ఇస్లాం అధ్యర్యాన జరిగింది

అంధ్రలో మిశ్రమ ప్రభుత్వ స్థాపన

సయ్యద్ లతీఫ్ విమర్శ

కర్నూలు, సెప్టెంబరు28: "మిశ్రమ ప్రభుత్వ స్థాపనకు జరగుతున్న పాటకమును చూస్తే ఆంధ్రలో ఏ ఒక్కరూ సంతోషించరు" అని ఇటీవల వరకు ఉస్మానియా కాలేజి ప్రిన్సిపాల్ గవున్న డాక్టర్ సయ్యద్ లతీఫ్ పత్రికా ప్రతినిధులకు చెప్పారు

ఆధిక పార్టీని బట్టి మిశ్రమ మంత్రివర్గమును పడ పుటకు ప్రకాశంగారు సిద్ధి పడటం కూడ పద్ధతిలోని అధిక సంఖ్యాకులకు వమ్ముతగ, సంతోషముగ వుండవచ్చును కాని ఈ కలియికకు చెందకాల కార్యక్రమం ఏమైనా వుందా లేదాయనీ ఆదిలోగాని దరిమిలాగాని తేలాలు వస్తే ఏమి జరుగుతుందీ అనే విషయాలను గమనించాలి నూతనంగా ఏర్పడే ఆంధ్రరాష్ట్రంలో మిశ్రమ మంత్రివర్గ పాలనకు పూనుకొనుట ప్రమాదకరం ప్రస్తుతం కొనసలిపింది సుస్థిరమైన ప్రభుత్వం సమర్థమైన పరిపాలన ఈపరిస్థితులలో ఆశ్చర్యమని పాలన తప్పు తగింది మరొకటి లేదు" అని కూడ డాక్టర్ లతీఫ్ అన్నారు.

పాకిస్తాన్‌లో కూడా ఆటం పరిశోధన

కరాచీ సెప్టెంబర్ 28 పరమాణు శక్తి పరిశోధనలను జరిపేనిమిత్తం పాకిస్తాన్‌లో ఒక పరిశోధనాలయం నెలకొల్పబడనదనీ అది అప్పటికే కొన్ని ప్రారంభ పరిశోధనలను చేసిందనీ పాక్ పరిశీలనలశాఖ మంత్రి అబ్దుల్ కయూంఖాన్ నేడు పార్లమెంటులో తెలియజేశారు అణుశక్తి ఖనిజాల కోసం భూగర్భ పరిశోధనశాఖ త్వరలోనే పరిశీలన జరుపుతున్నదని కూడా ఆయన తెలియజేశారు

స్వదేశీ సరుకులనే కొనాలనే చట్టం

అమెరికన్ సరుకులనే భాగ్యమయి వంతివరకూ కొనాలని అమెరికాలో ఉన్న శాసనమే పరిపాకిస్తాన్‌లో కూడా ప్రతిపాదించటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదనిఆయన తెలియజేశారు

పెద ఎత్తున విదేశాలనుంచి వస్త్రాల దిగుమతికి లైసెన్సులు త్వరలో ఇవ్వబడతవని ఆయన తెలియజేశారు

ఆంధ్ర క్రైస్తవ నాయకులసభ

కర్నూలు, సెప్టెంబరు 28 ఆంధ్ర క్రైస్తవ నాయకుల సంఘం సమావేశం ఈనెల 30 నేదీన కర్నూలులో కోల్స్ మెమోరియల్ హాస్టల్లో జరుగుతుందనీ, బయట నుండి వచ్చేవారికి వసతి ఏర్పాటు చేయబడినదనీ ఆంధ్ర క్రైస్తవ నాయకుల మహాసభ కన్వీనరగా శ్రీ డి ఎన్ బాబూరావు తెలియజేశారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, లిమిటెడ్.
(స్థాపన 1908)

అనుమతిపొందిన మూలధనం	...	రు 2 40 00 000
జారీచేసి, తీసుకోనిన మూలధనం	...	రు 2 00 00 000
చెల్లించబడిన మూలధనం	...	రు 1 00 00 000
రిజర్వు నిధులు	...	రు 1 28 00 000

హెడ్ ఆఫీసు: బరోడా
మద్రాసు ఆఫీసు 8, ఎల్లిబాలు చెట్టి వీధి, మద్రాసు 1
1 నుండి 12 నెలలవరకు విన్నవాయిదా డిపాజిట్లు అంగీకరించబడును
— దరఖాస్తుమీద వడ్డీరేట్లు తెలుసుకొనవచ్చును
సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు వంద నికు 1¾% వడ్డీ ఇవ్వబడును వారమువారీ కాకపోతే విత్‌డ్రాయిస్తే అయితే విత్‌డ్రాచేయు మొత్తమునకు పరిమితిలేదు
ముఖ్యమైన విదేశకేంద్రముల కన్నిటిమీద లెటర్సు ఆఫ్ క్రెడిట్ యివ్వబడును
విదేశ విక్రయాల వ్యాపారము చేయబడును
అన్నివిధములైన దేశీయ విదేశీయ బ్యాంకింగ్ వ్యాపారం చేయబడును
కల్లూరి గోపాలరావు, మద్రాసు ఆఫీసు మేనేజరు
మాత్యు ఎస్ డి సౌజ, జనరల్ మేనేజరు

తూర్పు రైల్వే

1953 అక్టోబరు నుండి కొత్తటైమ్‌టేబిల్

* డౌన్ బొంబాయి - హౌరా మెయిల్, నాగపూర్ మార్గంగా వేగము చేయబడినది
* ప్యాసింజరు మరియు లోకల్ రైలు బండ్లు పొడిగింపబడినవి

1953 అక్టోబరు 1-వ తేదీనుండి రైళ్ల రాకపోకల్లో మార్పులు చేయబడును అందులో ముఖ్యమైనవి ఇందుక్రింద నోటు చేయబడినవి

రైలు నెంబరు & పేరు	స్టేషన్	వదలు వేళ	స్టేషన్	చేరు వేళ
అప్ రైలు బండ్లు				
43 అప్ హౌరా-మద్రాసు మెయిలు	హౌరా	16 50	జాజ్పేరు	10 15
45 అప్ హౌరా - విజయవాడ జనతా ఎక్స్‌ప్రెస్	హౌరా	22 5	జాజ్పేరు	18-35
63 అప్ తూర్పాన్ ఎక్స్‌ప్రెస్	హౌరా	12 15	మొఘల్ సరాయ్	0 31
301 అప్ హౌరా పూరి ఎక్స్‌ప్రెస్సు	హౌరా	20 50	పూరి	7 30
డౌన్ రైళ్ల బండ్లు				
5 డౌన్ బొంబాయి హౌరా మెయిల్ - అలహాబాదు మీదుగా	మొఘల్ సరాయ్	23-13	హౌరా	11 15
41 డౌన్ బొంబాయి-హౌరా మెయిల్ జాగపూరు మీదుగా	జాగపూరు	10-10

బరిష్ కేంబ్రిడ్జి షైర్ టిక్కెట్లకు
వెంటనే మీ ఆర్డరు ఇవ్వండి
కేబుల్ ద్వారా సొమ్ము పంపుటకు
రు 14 4 0 పేరు, అడ్రసు ఇంగ్లీషులో స్పష్టి చేసి 9-10-53 లోగా పంపవలెను
పరాపరి రశీదుకు రు 1 4 0 అధనం బహుమతుల పటి 0 6-0 ఇంగ్లీషులో వ్రాయండి. డిస్ట్రిబ్యూటరు:
ఆర్ యస్ వానిస్,
72, లింగి చెట్టి వీధి మద్రాసు 1

అ గురు
సుకోమారమైన పరిమళము గలది

శ్రేష్ఠమైన సుగంధ ద్రవ్యములతో తయారు చేయబడి మనోహరమైన పరిమళము నొసగును భారతదేశ సుగంధ ద్రవ్యములలో అగురు దాంపోలాంటిది
బెంగాల్ కెమికల్
కలకత్తా బొంబాయి కాన్పూరు
యే జంటు
ఎన్ దేశాయ్ గాండర్ & కో,
41 ఎ దరువీధి మద్రాసు

దక్షిణ రైల్వే
నోటీసు

బుక్కుస్టాలు కంట్రాక్టులు

దిగువ వివరింపబడిన స్టేషనులలో పుస్తక విక్రయ శాలలు నడుపుటకు పుస్తక విక్రయ వ్యాపారస్తులు, లేక ఫరములవుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

గ్రూపు I	గ్రూపు II
1 కాకినాడ పోర్టు	1 అనంతపురము
2 కాకినాడ టౌను	2 చిత్తూరు
3 నర్సారావుపేట	3 కడప
4 తాడేపల్లిగూడెం	4 పాకాల
	5 ధర్మవరం
	6 హోస్పేట

2. పైగ్రూపులలో విడివిడి స్టేషనులకు కంట్రాక్టులకై పంపు దరఖాస్తులు అంగీకరింపబడవు. రెండు గ్రూపులలోని స్టేషనులకు దరఖాస్తుపంపు వర్తకులు లేక ఫరములు రెండు గ్రూపులకున్నూ విడివిడిగా పంపవలెను

3. పైపేర్కొనబడిన దరఖాస్తు దారు పెట్టు యిట్లు తెలుపబడిన 8 నెలలలోగా పుస్తక విక్రయశాలలు ప్రారంభించవలెను

4. దరఖాస్తు, నిరయించిన ఫారములలో పంపవలెను ఒక ఫారము ఖరీదు ఒక్క రూపాయి (ఒక్క రూపాయి మాత్రం) ఈ ఖరీదు పే. మా. పరు & క్యాషియరు 'దక్షిణరైల్వే' పుస్తకాలు, మద్రాసువారికి చెలించవలెను పోస్టరు & క్యాషియరు ఫారము ఖరీదు (కిందట రు 1/ చెల్లించుకొని యిచ్చిన రశీదును చూపించి, దరఖాస్తు పెట్టదలచినవారు దిగువ పంతికము చెసినవారి ఆఫీసువుండి అగ్రిమెంటు పత్రములు, కండిషనులుగల దరఖాస్తు ఫారములు పొందవచ్చును దరఖాస్తు ఫారము ఇతరులకు మార్చ గూడదు దాఖలు సొమ్ము వాపసురాదు

5. బయానా క్రింద రు 200/- లు రైల్వేకు చెల్లించి నదరు రశీదు దరఖాస్తుతోంట పంపవలెను ఈ సొమ్ము రొక్కంగా చెల్లించవచ్చును లేక మునియార్డరు ద్వారా పే. మా. పరు & క్యాషియరుకు యీ నోటీసు రెఫరెన్సు మీదుపరుస్తూ పంపవచ్చును పెట్టెస్తూగాని దరఖాస్తుదార్ల బయానా సొమ్ము వారికి వెంటనే వాపసు చేయబడును పెట్టెకుఅయిన దరఖాస్తు దారుని బయానా మొత్తం లైసెన్సుఫీజు క్రింద పర్దుబాటు చేసుకొనబడును

6. దరఖాస్తులు సీలుచేసిన కవర్లలో పంపుచూ, కవరుపై "బుక్కు స్టాలు కంట్రాక్టు గ్రూపు I లేక II అని వ్రాసి చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణరైల్వే మద్రాసు వారి పేర పంపవలెను ఒకదరఖాస్తు దారే రెండుగ్రూపులకు టెండరు పంపుచున్నచో రెండుగ్రూపులకు వేరు వేరు కవర ఉపయోగింపవలెను

7. దరఖాస్తులు దాఖలు చేసికొనుటకు ఆఖరు తేది 31-10 1953 మధ్యాహ్నము 12 గం॥ అం

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
19 9 53 మద్రాసు

కుష్ఠ * టాబ్లెట్
సర్వ రకాల మేహమచ్చలు సెగ, పవాయి వ్యాధులకు, గ్యారంటీచికిత్స క్యాటలాగుకు చిరునామా జి వి రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) "భాస్కర శ్రీమము" గోపాలపురం, తూ గోదావరి

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty St, Madras

రేడియో

గురువారం, అక్టోబరు 1 వ తేదీ

విజయవాడ

ఉ॥ 6 45 స్వాగతం, బృందగానం వేదోక్త ఆశీర్వచనము, ఆశీస్సులు, అష్టావధాని శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రి కాళీ కృపాచార్యులు, శ్రీ శివశంకర స్వామి 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వలె 7 30 షేక్ చిన్నపీరు సాహెబ్ షేక్ అదంసాహెబ్ బాదస్వరయుగళం 8 అంగ్లమున వా॥ 8-15 ఆంధ్రపళస్తి కవిసమ్మేళనం విశ్వబాధ- సత్యనారాయణ, జి జానుపతుల్ల శీతారామమూర్తి శాదరి, శ్రీరంగం శ్రీనివాసరావు, రాయప్రోలు సుబ్బారావు పుటపర్తి నారాయణాచార్యులు కనుపర్తి వరలక్ష్మమ్మ, గడియారం వెంకటశేషశాస్త్రి

మ॥ 12 30 డి శ్యామల (గాత్రం) 1 మద్రాసు (బి) వలె 1 30 మద్రాసు (ఎ) వలె 1-30 హిందీలో వా॥ 1 50 తెలుగున వా॥ 2 పేదు నూరి కృష్ణమూర్తి 4 బొమ్మరిల్లు

సా॥ 5 30 మద్రాసు వలె 6 పద్యఎకనము అద్దంకి శ్రీరామమూర్తి 6 15 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6 20 వాద్యబృందం 6 30 ఆంధ్రశ్రీ (రూపకము) రచన మలంపల్లి సోమశేఖరశర్మ 7 తెలుగున వా॥ 7 15 ఆంధ్ర సామ్రాజ్యవిరణ: కర్నూలు నుండి ప్రత్యక్ష ప్రసారము 7-30 మద్రాసు వలె 7 45 వాంఛాసిద్ధి (ప్రహసనం) ఉన్నవ లక్ష్మీనారాయణ 8 ద్వారం వెంకటస్వామినాయుడు వయోలిన్ 8 30 కలనిజమైంది (ఆంగ్లం) మార్సెలా హార్డీ 9 ఆంగ్లమున వా॥ 9 15 ఆంధ్ర ప్రజలకు నూర్మిరాష్ట్ర గవర్నరు చందులాల్ త్రివేది సందేశం (ఆంగ్లం) 9 30 రాష్ట్రావతరణ మహోత్సవం రేడియో సమితి 10 0 మద్రాసు వలె

మద్రాసు (ఎ)

ఉ॥ 6 55 స్వాగతం 7 0 ఉదయగానము (రి) 7-15 తిమిళమున వా 7 30 హరి అచ్చుత రామశర్మ 8-0 ఆంగమున వా 8 15 ఆంధ్ర ప్రజకి పతి సమ్మేళనం (విజయవాడ వలె)

మ॥ మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తిమిళం) 1-0 మహిళామండలి నీరజనీ నవ్య (ధ్రరామ) వ్యాగతి రూపకం 1 30 గీతిమంజరి (రి) 2 0 తిమిళమున వా 2-10 మద్రాసు (బి) వలె 2-15 ఉన్నతి పాఠశాలా విద్యార్థులకు (తిమిళం) 4 30 పాశ్చాత్య సంగీతం (రి),

సా॥ 5 30 మద్రాసు (బి) వలె 6 0 ఆంగమున వా భౌతిక ప్రకటనలు వాతావరణం వాణిజ్య వార్తలు (ఆంగం) 6 15 కల్పకం సుబ్రహ్మణ్యం 7-0 క్లారినెట్ విలయ విద్వాంసుడు 7-15 తిమిళమున వా 7 30 కోపమేమో వలైతోల్లయ్ (తిమిళ ప్రహసనం) 7-45 మద్రాసు (బి) వలె 8 30 కల నిజమైంది (ఆంగం) నూర్సిల్లా హార్డీ 9 0 ఆంగ్లమున వా 9 15 ఆంధ్ర ప్రజలకు నూర్మిపంపు గవర్నరు శ్రీ చందూలాల్ త్రివేది సందేశం 9-30 కుంభికోణం బి భక్తపాణి (గాత్రం) 10-0 పాశ్చాత్య సంగీతం (రి)

మద్రాసు (బి)

ఉ॥ 6 45 విజయవాడవలె 7 0 తెలుగున వా 7 15 గీతాంజలి పి భానుమతి 7 30 మద్రాసు (ఎ) వలె

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం 12 30 పిలల పాటలు (రి) 1 0 టంగుటూరి సూర్యకుమారి 3 (రి) 1-30 ఆంగ్లమున వా 1-40 గీతిమాలిక (రి) 1 50 తెలుగున వా 2-0 చిల్లర పాట విలయ విద్వాంసుడు 2 15 భావగీతాలు (రి) వి ఎరికి పి వా శ్వర రావు 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు 4 30 మద్రాసు (ఎ) వలె

సా॥ 5 30 ఘంటసాల వెంకటేశ్వరరావు 5 45 కమలా చంద్రబాబు (గాత్రం) 6 మద్రాసు (ఎ) వలె 6-15 అర్ బాలసరస్వతి దేవి 6 30 ఆంధ్రశ్రీ (రూపకం) రచన మలంపల్లి సోమశేఖరశర్మ 7 తెలుగున 7 15 ఆంధ్రరాష్ట్రావతరణ కర్నూలు నుండి ప్రత్యక్ష ప్రసారము 7-30 దేవుల పలి కృష్ణశాస్త్రి రచనలు అనసూయాదేవి సితార 7 45 అదర్శ శిఖరరోహణ విపంచికా సంగీతచిత్రము కూర్పు, నిర్వహణ: ఈమని శంకరశాస్త్రి 8 ద్వారం వెంకటస్వామి నాయుడు బృందం వయోలిన్ ఎంచకం (విజయవాడనుండి రిలే) 8 30 మద్రాసు (ఎ) వలె 9-30 ఆంధ్రరాష్ట్రావతరణ (విజయవాడనుండిరిలే) 10 ఈమని శంకరశాస్త్రి వీణ

హైదరాబాదు

ఉ॥ 6-55 ప్రభాతగీతి (రి) 7 తెలుగున వా॥ 7 15 కె పుష్ప (గాత్రం) 7 45 డి కె పటమ్మాళ్ (రి) 8 ఆంగ్లమున వా॥ 8-15 హిందీలో వా॥ 8-30 అబుల్ కరీం ఘజల్ 8 45 ప్రభాతి మక్షీం ఖయాల్ 9 5 సుందరం హుసేన్ (తిల్లా).

మ॥ 12 30 మిలిటరీ గీతి (రి) 12 50 మరాటీలో వా॥ 1 స్త్రీ సంభార్ 1-45 వాద్యసమ్మేళనం (రి) 1-50 తెలుగున వా॥

సా॥ బాలవినోదం 6 ఘుంగరూ హుస్సేన్ తిల్లా 6 10 స్థానిక ప్రకటనలు 6 15 ప్రభాతి ముక్షీన్ ఖయాల్ మూల్తానీ 6 30 క్వాయం హుస్సేన్ తిల్లా 6 45 గ్రామసీమ కార్యక్రమం 7 తెలుగున వా॥ 7 15 గ్రామసీమ 7 45 కన్నడమున వా॥ 8 పమూర్ పక్షీధీ పీయపద్యగానం 8 15 అబుల్ కరీమ్ ఘజల్ 8 25 ప్రభాతి ముక్షీన్ ఖయాల్ 8 45 క్వాయం హుసేన్ సారంగి 9 సంగమ వా॥ 9 15 ఉరూలో వా॥ 9-30 కె పుష్ప (గాత్రం)

బెంగాలులో బియ్యంధర తగ్గింపు

వామపక్షాలవారి ఆందోళన ఫలితం

కలకత్తా సెప్టెంబరు 28: ప్రాచుటరీ రేషనింగ్ అమలులోవున్న ప్రాంతాలలో బియ్యంధర సేరుకు రెండణాలు, 9 అణాలనుంచి 7 అణాలకు తగ్గించడానికి ప్రభుత్వంవారు నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి డాక్టరు రాయ్‌తో రాయబారాలు జరుపుతున్న వాయకులు ప్రకటించినప్పుడు 15 వేలమంది ఆహార ప్రదర్శకులు జయజయ ధ్వనులు చేశారు మార్పుకు లోనైన రేషనింగు ప్రాంతాల్లో బియ్యంధర మణుగుకు 2½ అణాలు తగ్గింద ప్రభుత్వం నిర్ణయించిందని ఈ వాయకులు ప్రకటించారు. ఆహార పరిస్థితిని చక్కబరచడానికి తాము ప్రారంభించిన ఉద్యమం చాలావరకు ఫలప్రద మైందని వాయకులు ప్రకటించినప్పుడు ప్రజలు ఆనందం వెల్లడించారు

కిచ్చాయితో ఆలోచించే బియ్యంధర తగ్గిన ప్రభుత్వం నిర్ణయించిందని తరవాతి ప్రభుత్వంవారు ఒకప్రకటనలో తెలియజేశారు ఆందోళనను ఆపుచేయగానే ఆహారాందోళన పందర్భమున అరెసయినవారి నందరిని విడదల చెస్తామని ప్రభుత్వంవారు వాగ్దానం చేసినట్లుగూడా వాయకులు ప్రకటించారు

కలకత్తాలోను, పారిశ్రామిక ప్రాంతాలలోను పూజలు చేసేవారికి ఆకోబరు 12 నుంచి గోధుమలను చవకధరకు అనగా మణుకు 14 రూపాయలకు ఏపయి చెస్తారనిగూడా ప్రభుత్వంవారు ప్రకటించారు కొన్ని ఇతర సౌకర్యాలనుగూడా ప్రభుత్వంవారు ప్రకటించారు.

కలకత్తా ప్రాంతంలో పోలీసులకు ప్రజలకు సంఘర్షణ

ఒకని మరణము

కలకత్తా, సెప్టెంబరు 28 ఇక్కడికి 24 మైళ్ళ దూరమున వున్న నవభాగ్నాక్‌లో వందలాది ఆహార ప్రదర్శకులకున్ను పోలీసులకున్నూ మధ్య జరిగిన సంఘర్షణలో ఒకడు మరణించాడు

ప్రదర్శకులు హౌరా వెళ్లుతున్న రైలును బలవంతంగా ఆపడానికి ఎక్కడ ప్రయత్నించారు పోలీసులు అడగించగా ఉభయపక్షాలకూ సంఘర్షణ జరిగింది పోలీసులలో అరడజను మందికీ, ప్రదర్శకులలో చాలామందికీ గాయాలు తగిలాయి ఆత్మరక్షణ కోసం ఒక పోలీసు తుపాకి కాల్చాల్సి వచ్చిందని పోలీసులు అన్నారు కాల్పుల ఫలితంగా ఒకడు మరణించాడు

నగర ఎరిపర ప్రాంతాలలో యితరచోట్లగూడా సంఘర్షణలు జరిగినట్లు తెలుస్తున్నది

వివిధ ప్రదేశాలలో పోలీసులు 20 వేల మంది ఆహార ప్రదర్శకులను ఆపివేశారు చాలామందిని కర్రలతోనికి తీసుకువస్తారు

కొన్ని ప్రదేశాలలో పోలీసులు లారీలను ప్రయోగించారు

ఈ కల్లోలం హౌరా, హుగ్లీ జిల్లాలలో జరిగింది జాతీయకార్మిక కమిటీవారు సంఘటితపరిచిన రయితులు రైతుల్ల సమ్మెకు పడిచివచ్చారు అనేక స్థలాల్లో పోలీసులు వారిని అడగించి ముందుకు తోసుకునిపోవడాని పూనుకున్నారు మొదటివారు పోలీసు మాట విన్నప్పటికి కొంతసేపు వచ్చిన తరువాత పోలీసు మాటను పెడచెవిని పెట్టి రైల్వేలైనుమీద చేరి పటాలు పీకివేయడమూ పిగ్నల్సు పాడుచేయడమూ రైళ్ళను ఆపడము మున్నగు అకార్యాలు చేయ మొదలు పెట్టారు పోలీసులు కతినంగా వందలించారు ప్రజలు రెచ్చిపోయి పోలీసులపై రాళ్లు రువ్వారు పోలీసులు లాఠీలు ప్రయోగించారు

కలకత్తా దక్షిణము తూర్పునుంచి వస్తున్న రయితులు యింత వెంకిగా ప్రవర్తించలేదు పోలీసులు ఆగమని చెప్పినప్పుడు వారు ఆగి వేలమీద కూలబడి నినాదాలు చేశారు కొన్ని ప్రదేశాల్లో ప్రజలను కొంతదూరం పంపివేయడానికి పోలీసులు లాఠీలు ప్రయోగించారు

చాలామంది ప్రదర్శకులను అరెస్టు చేశారు ఒక్క హౌరాలోనే 400 మంది అరెస్టు అయినారు వీరిలో 150 మందిని తరువాతి విడుదల చేశారు

ఇండియాతో వుంటేనే కాశ్మీర్‌కు మోక్షం

శ్రీనగర్ సెప్టెంబరు 28: భారతదేశంతో సంబంధం పెటుకోవటంవల్ల మాత్రమే కాశ్మీర్ ప్రదర్శనపై అంతరంగిక స్వాతంత్ర్యం కలిగి వుంటుందని జాతీయ సమాఖ్య కార్యకర్తలలో ప్రతిఒక్కరూ గట్టిగా నమ్ముతున్నట్లు కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ ఇవ్వాళ ఉరి బునియాల్ పరిసద్దుప్రాంత ప్రజల సభలో అన్నారు.

జనవాక్యం ద్వారా ట్రస్టీ పరిష్కారం

యుగోస్లావియా తిరస్కృతి

బెల్గ్రేడ్, సెప్టెంబరు 28 — ట్రిస్టీలో ప్లెబిసిటీ పెట్టాలంటూ ఇటలీ ప్రధాని పెల్లా చేసిన సూచనను యుగోస్లావియా నేడు తిరస్కరించింది

తాను ఈ సూచనను తిరస్కరిస్తున్నటు తెలుపుతూ ఇటలీ ప్రభుత్వానికి బెల్గ్రేడ్ ప్రభుత్వం ఒక ఉత్తరాన్ని గూడా వ్రాసింది

(ట్రిస్టీ) యిటలీ పరిపాలనలో వుండగా ఆ ప్రాంతంలో నివసిస్తున్న యుగోస్లావ్‌లకు ఎన్నో అన్యాయాలు చేసింది వారిని ఎన్నో కష్టాలు పెటి అచ్చట వుండేందుకు వీలు లేకుండా చేసింది ఇప్పుడు ఆ పొరపాటన్నింటిని సర్దుకోగల సామర్థ్యం పెల్లా ప్రభుత్వానికి వుంటె పెబిసైటు హక్కు అవుతుంది లేకపోతే కాదు అని యుగోస్లావియా ఇటలీకి తెలియజెప్పింది

లుగానోలో అగ్ర రాజ్యాల సమావేశం

పశ్చిమరాజ్యాలకు రష్యా ప్రత్యుత్తరం

మాస్కో, సెప్టెంబరు 28 ఆక్టోబరు 15వ తేదీవాడు లుగానోలో సమావేశమై ఆస్ట్రియా జర్మనీ సమస్యలను గూర్చి చర్చిదామంటూ సెప్టెంబరు 28 తేదీనాడు పశ్చిమ రాజ్యాలవారు ఎంపిన ఆహ్వానానికి రష్యా ఇవ్వాళే సమాధానం ఇచ్చింది

అయితే ఈ సమాధానంలో రష్యా తాను ఈ ఆహ్వానాన్ని అంగీకరిస్తున్నట్లుగాని తిరస్కరిస్తున్నటుగాని స్పష్టంగా చెప్పలేదని, ఏవో హామీలను మాత్రం చాలా కోరిందని అభిజ్ఞులయినవారు అంటున్నారు అంతకుమించి ఈ ప్రత్యుత్తరంలో ఏమి వున్నదో ఇంకా బయటపడలేదు

రష్యా ఈప్రత్యుత్తరాన్నిమాస్కోలోవున్న అమెరికా బ్రిటన్, ఫ్రాన్సు రాయబారి కార్యాలయాలకు పేరు పేరుగా వ్రాసిపంపించింది ఈ రాయబారి కార్యాలయాలవారు దీన్ని గూర్చి ఇంతవరకు ఎట్టి వ్యాఖ్యానం గాని చెయ్యలేదు

లండన్‌లో గాంధిజీ చిత్రపటావిష్కరణ

లండన్, సెప్టెంబరు 28: అక్టోబరు 2 వ అనగా గాంధిజీ పుట్టిన జన్మదినోత్సవ సమయము లండన్ ఈస్టెండులో నికెగ్స్లీ హాలులో గాంధిజీ చిత్రపటావిష్కరణ జరుగుతుంది

1931 లో రౌండుటేబులు సభికుడు వచ్చినప్పుడు గాంధిమహాత్ముడు ఈ భవనంలో మిస్ మూరియల్ లెస్టర్ అతిథిగావున్నారు

భారతప్రభుత్వ కార్మికశాఖామంత్రి బహూకరించిన ఈ గాంధిజీ చిత్రపటమును బ్రిటన్‌లో భారత హైకమిషనరైన శ్రీ వి జి ఖేర్ ఆవిష్కరిస్తారు

ఆవాడు భారతీభవనంలో మహాత్ముని జన్మదినోత్సవాలు జరుగుతాయి సాయంత్రం రెజవాలు పోరెన్సుకు అధ్యక్షతనిను బహిరంగసభ జరుగుతుంది

నేషనల్ కాడెట్ దళాలు

ప్రశంసనీయ కృషి

రాజమండ్రి సెప్టెంబర్ 29 ఈనెల 16 వ నేషనల్ కాడెట్ దళ వారు ప్రారంభించిన పనాయ కార్య క్రమం చాలా చురుకుగ పాలుతున్నది రోజుకు 8 గం॥ చొ॥ 4 రోజులు పని చేసి చాలా అస్థిప స్థలం రక్షించారు ఖరీదైనవస్తువులు యజమానులకిచ్చి వేశారు గృహనిర్మాణ సామగ్రిని ఒక చోట చేర్చారు ప్రమాదకరమైన గోడలను పడగొట్టారు

8 రోడ్లు మరమ్మతు చేశారు 200 గజాల పొడవున మురికి నీరు తీసివేసి ఎరికుభ్రంచేశారు కాలేరువద్ద పడిన గండి పూడ్చారు ఎగువు దిగువుగా వున్న ప్రదేశాలు పరిపూర్ణం చేశారు డా॥ శ్రీమతి సుశీలాదాయకు (ఫిల్లీస్ట్రీ ఆరోగ్య మంత్రిణి) మద్రాసు విద్యామంత్రి యం వి కృష్ణరావు, శివమద్రాసు దళ కమాండింగ్ ఉద్యోగిగార్లు ఈ ప్రదేశం పరిశీలించారు యు పి ఐ

విచారణలో వున్న ఖైదీ మరణము

కలకత్తా సెప్టెంబరు 28: విచారణలో వున్న ఖైదీ కనమ్ ఈశ్వరన్ అను వ్యక్తి లో మరణించాడని పశ్చిమ బెంగాలు ప్రభుత్వంవారు ఈ వేళ ప్రకటించారు

ఈతడు కలకత్తా పోర్టు కమిషనర్ కార్యాలయంలో ఉద్యోగి తిను ఉద్యోగపరిస్థితుల విషయమై పోర్టు కమిషనరు కార్యాలయోద్యోగులు కోరిన కోర్కెల సందర్భమున ఈతడు చెరపాలలో నిరశన దీక్ష ప్రారంభించాడు సెప్టెంబరు 19 వ తేదీన నిర్బంధించారు చెరపాలలో చేర్చినప్పుడు అతని ఆరోగ్యం పరిగా లేదు బంధనలో ఆయన ఉపవాసం ప్రారంభించాడు తరువాతి అతనికి నెమోనియా వ్యాధివచ్చింది వైద్యుల సలహా పై అతడు ఉపవాసం మానాడు అసుపత్రిలో చేర్చారు వైద్యులు యెంతో శ్రద్ధవహించినా అతనిప్రాణ రక్షించ వీలులేకపోయిందని ప్రకటన తెలుపుతున్నది.

ప్రభుత్వంతో పూర్తి సహకారం

నిడదవోలు వర్తకుల తీర్మానం

నిడదవోలు, సెప్టెంబర్ 26: పట్టణ వర్తకసంఘంవారు మండల కార్యదర్శిగారి అధ్యక్షతన నిన్న సమావేశమైనారు కొవ్వూరు డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసరు వై బి రామచంద్రరావు స్పెషలు ఆడిటింగ్ టాక్స్ ఆఫీసరు ఎ చక్రధరరావుగార్లు కూడ సభలో పాలుగొన్నారు శ్రీ సూర్యప్రకాశ్ రావుగారు సమావేశం అవసరం వివరించారు

పీడిత యీవర్తక సంఘమును అమ్మకపు పన్ను అభివృద్ధి సంఘంగా మార్చాలని తీర్మానించారు సక్రమంగా వ్యాపారం చేస్తూ ప్రభుత్వ దాయాన్ని పెంపొందించవలసినదిగా వర్తకులను కోరుతూ తీర్మానం చేశారు ఇతర చోట్ల కూడా యిట్టి సంఘములేర్పరచి ప్రభుత్వంతో సహకరించాలని కోరారు శ్రీ జి వీరన్నగారి పందనములతో సభ ముగిసింది స్వ వి

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఆందోళన

కాంగ్రెసువారు పాల్గొనరాదని అగర్వాల ప్రకటన

నాగపూర్ సెప్టెం 28 మూడవ రాష్ట్రాల ఏర్పాటుకు సంబంధించిన విషయాలలో, ఆందోళనలలో కాంగ్రెసువారు పాలుపడరాదని అఖిల భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ఎస్ ఎన్ అగర్వాల్ అన్నారు

అంటే కాంగ్రెసువారు ఈ విషయమై అభిప్రాయాలు ప్రకటించకుండా చేయాలనిగానీ, దృక్పథాలను అణచివేయాలనిగానీ కాంగ్రెసు కార్యవర్గ అభిమతం కాదనీ, ఈ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరగాలని కాంగ్రెసు భారతప్రభుత్వం కూడా అంగీకరించి వున్నవి కాబట్టి ఈ విషయాన్ని త్వరలో నియమించబడే ఉన్నతాధికార స్థాయిగలకమీషనూ, ప్రజలూ సంగతి సందర్భాలను జాగ్రతగా గమనించి సరియైన నిర్ణయాలను చెప్పేటట్లు వదిలివేయడంవల్ల ప్రమాదం ఏమీవుండదనీ ఆయనన్నారు

అశోక్ మెహతా ప్రభృతుల విచారణ

కేసు ట్రాన్స్ ఫరుకు మేజస్ట్రేటు అసమ్మతి

సూరత్, సెప్టెంబరు 28: పరిధూమ సత్యాగ్రహంలో పాల్గొన్న శ్రీ అశోక్ మెహతా ప్రభృతులపై కేసులను వదలివేసి ట్రాన్స్‌ఫర్ చెయ్యాలని ప్రాసిక్యూషన్ వారు పెట్టుకొన్న దరఖాస్తును నేడు కోర్టువారు కొట్టివేశారు

ప్రాసిక్యూషన్ వారు తాము ఈ ట్రాన్స్‌ఫరును అభియోగుల పేలు వద్ద దృష్టిగా వుంచుకొని కోరుతున్నామని చెప్పకున్నారు కాని అభియోగులయిన శ్రీ మెహతా ప్రభృతులు తమ్ము ఇరుపట విచారిస్తే కలిగే ఆపేలు ఏమీ లేదని తెల్పినకారణంగా, కోర్టువారు ఈ ప్రాసిక్యూషన్ వారి ఈ దరఖాస్తును కొట్టివేశారు

280 మంది సత్యాగ్రహుల అరెస్టు

పర్భీ ధర్మాపురం తాలూకాలలో ప్రజాపోలీసులు పాగిస్తున్న భూమి సత్యాగ్రహ పందర్భంలో నేడు బాల్ధ, ధనగ్‌మల్, పాటాండా గ్రామాలలో 280 మందికి పైగా సత్యాగ్రహులను అరెస్టుచేశారు

ఇవ్వాళ్లమంచి ఈ తాలూకాలో సత్యాగ్రహంతీవ్రతరంచెయ్యబడింది పూర్వంలాగా సత్యాగ్రహులంతా ఒక్కపారిగావచ్చి బంజరుభూములను పాగుచేయడానికి ప్రయత్నించడం కాకుండా ఒక మురాతిర్వాతి ఇంకొకటిగా ఇందుకు దిగుతున్నారు

ఈ సత్యాగ్రహంలో అరెస్టయిన 281 మందిలోని 55 మందిని మైనారిటీ దాటవికారణంగా పర్భీకోర్టుకు పంపిన అనంతరం వదిలివేశారు 226 మందిని విచారించి 25 రూపాయల జరిమానా లేకపోతే 2 నెలల కారాగారశిక్ష విధించారు. ఇందులో ఎవరు జరిమానా చెల్లించలేదు

కర్నూలులో ఆంధ్రరాష్ట్ర ప్రచారక మహాసభ

విజయవాడ, సెప్టెం 28: ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారక సమితి కర్నూలులో యీనెల 30 వ జరుగుతుంది కర్నూలునగర హిందీ ప్రచారసభ ప్రారంభోత్సవంతూడా అప్పుడే జరుగుతుందని ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు ప్రకటిస్తున్నారు మరుసటిరోజు గాంధిజయంత్యుత్సవం కూడ యీసంస్థవారు జరుపుతారు

ఆంధ్రమంత్రి వర్గ నిర్మాణ సమస్య

కర్నూలుకు నాయకుల రాక ప్రజలలో ఆసక్తి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, సెప్టెంబరు 28 కృషికర్ పార్టీనాయకులు శ్రీ ఎన్ రంగా, గొల్లపల్లి సూర్యారావుగారలు రేపు ఇక్కడికి వచ్చే లక్షణం కనిపించడంలేదు వారి రాకతోగాని ఆ పార్టీ ప్రణాళిక స్పష్టంగా తెలియదు

ఆంధ్రరాజకీయ రంగంలో ప్రముఖ నాయకులు ఇక్కడికి వస్తున్నకొద్దీ మంత్రివర్గ నిర్మాణం గురించి ఇక్కడి ప్రజలలో ఆసక్తి కాతుకం ఎక్కువవుతున్నాయి

కళావెంకట్రావుగారు ఇటూర్ మహాలులో విడిదిగారు ఇక్కడే ఆంధ్రాసభ సభా కాంగ్రెసు పార్టీతోలి సమావేశం నేటి మధ్యాహ్నం జరిగింది మంత్రుల పేర్లను గురించి పత్రికలలో పడుతున్న వూహాగానాలను గురించి తనకేమీ తెలియదని వెంకట్రావుగారన్నారు ఈ విషయంలో తుది నిర్ణయాలు జరిగేలోగా అనేక సమస్యలు పరిష్కరించాలన్నారు మంత్రివర్గంలో కృషికర్ పార్టీ ప్రాతినిధ్యం ఆ సమస్యలలో ఒకటన్నారు చివరి నిముషం వరకు ఎవరూ ఏమి చెప్పడానికీ వీలు లేకుండా వున్నదన్నారు

విజయవాడనుంచి కొత్తవారపత్రిక

విజయవాడ సెప్టెంబరు, 28: శ్రీ కందిమల్లి సత్యనారాయణమూర్తిగారి సంపాదకత్వమున ప్రచురింపబడిన "పౌరవాణి" అను వారపత్రికకు నేడు విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులు డా॥ తెన్నేటి వెంకటశేషాచలపతిరావుగారు ప్రారంభోత్సవం జరిపారు ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీయుతులు కొత్తూరి శ్రీరామమూర్తి అటారత్నయ్య, జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి ప్రభృతులువచ్చి పత్రికను ఆశీర్వదించారు సంపాదకులు శ్రీ సత్యనారాయణమూర్తిగారు శ్రీయుతులు కోటంరాజా రామారావు లంకసుందరం, ఎం చలపతిరావు, మొదలగువారి సందేశములను చదివి పత్రికను ప్రోత్సహించవలసినదిగా కోరారు తర్వాత అల్పాహారవిందు జరిగినది.

బెజవాడ దుర్గాలయంలో పూజలు

విజయవాడ సెప్టెంబరు 28 ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవము నాడు విజయవాడలో వేంచేపియున్న శ్రీ కనక దుర్గామల్లేశ్వరస్వామివార్ల ఆలయములలో లక్ష కుంకుమార్చన లక్ష బిల్వార్చన అభిషేకము, బీదలకు అన్నదానము, మొదలగునవి జరుగునని ఎగిక్యూటివ్ ఆఫీసరు శ్రీ కె కృష్ణరావుగారు తెలియజేసున్నారు

ఆంధ్ర రాష్ట్రావతరణ సర్వోదయ కార్యక్రమం

అనంతాశ్రమం, సెప్టెంబరు 27 శ్రీ వి. వీరబ్రహ్మంగారు యిలా వ్రాస్తున్నారు "ఆంధ్ర రాజధాని కర్నూలు పట్టణంలో నూతన ఆంధ్ర రాష్ట్ర అవతరణోత్సవ సందర్భంలో సర్వోదయసూత్రాల ప్రసరించి జరుగు కార్యక్రమము వివరాలు,

అక్టోబరు 1 వ తేదీ సూర్యోదయాత్పూర్వం 4 గంటలనుండి 5 గంటల వరకు సర్వోదయ ప్రదర్శన అవరణములో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు స్థూపముపైన అఖండ జ్యోతి వెలిగించుట నూట పదహారు దీపములతో దీపారాధన చేయుట

సర్వోదయ ప్రదర్శన ప్రారంభోత్సవం, భూదానయజ్ఞ కార్యకర్తల సమావేశము భూదానయజ్ఞ ప్రారంభోత్సవం, బహిరంగ సభిలో భారతి ప్రధానామాత్యులు పండిత నెహ్రూగారు భూదానయజ్ఞ ప్రారంభోత్సవం జరిపెదరు. అపుడే ఎండితి నెహ్రూగారికి ఆంధ్ర దేశంలో భూదానమిచ్చిన దాతల దాన పత్రముల పరిపూర్ణ జరుగును రాత్రికి రాష్ట్ర సిద్ధిని గురించి, బుర్రకథ, హరికథా కాలక్షేపము ఏర్పాటు చేయబడును

2 వ తేదీ కార్యక్రమము, గాంధీ జయంతి, నూట పదహారు రత్నములతో అఖండ సూత్రయజ్ఞము పాగించుట, ఆంధ్రరాష్ట్ర నిర్మాణ కార్యకర్తల సమావేశము పై కార్యక్రమ నిర్వహణకు చురుకుగా సర్వోదయ కార్యకర్తలు పనులు పాగించుచున్నారు గాంధీ పార్కులో పిటి ఏర్పాటన్నియు జరుగుచున్నవి శ్రీరాముల స్తూపనిర్మాణము జరుగుచున్నది"

రాష్ట్రావతరణ వైభవంగా జరపాలని కమ్యూనిస్టుపార